# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 27, జూన్ 2024 | 16 పేజీలు


## అందరికి వైద్యం అందుబాటులో ఉండాలి

- జిల్లా ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

అందరికి వైద్యం అందుబాటులో ఉండేలా ఆసుపత్రి యాజమాన్యం చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని సర్జికల్ వార్డు, రేడియాలజి, హమ్ క్యాజు వాలిటి, డిఈఐసి డయాలసిస్ తదితర విభాగాలను పరిశీలించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అధికారులను ఏర్పాటు చేసిన సమీక్షా



16 పేజీలో

8 లో..



## జాడేలేని చినుకు

- ముఖం చాటేసిన వరణుడు
- మొక్కలకు నీరు పోస్తున్న కర్షకులు
- తొలకరికే పరిమితమైన వర్షం
- వెలవెల పోతున్న చెరువులు, కుంటలు

*పరకాల-ప్రభాతవార్త:*

దేశానికి అన్నం పెట్టే దాతల పరిస్థితి ఈ ఏడాది మరింత దయనీయంగా మారింది. మృగశిర కార్తెలో ఓ మోస్తరు వర్షం కురవడంతో అన్నదాతలు తమ వ్యవసాయ పొలాల్లో పత్తి పంటను సాగు చేశారు. తరువాత వరుణుడు కరుణించకపోవడంతో కర్షకుల పరిస్థితి దయనీయంగా మారింది. ఊరిస్తున్న మేఘాల వైపు అన్నదాతలు వరుణ దేవుడా

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం



2 పేజీలో

- మారక ద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత
- ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్‌గా మారాలని పిలుపు
- జిల్లా ఎస్పీ డా.శబరీష్ (ఐపిఎస్)

*ములుగు క్రైం, ప్రభాతవార్త:*

నేటి సమాజంలో మారకద్రవ్యాల బారిన పడి యువత పెడతోవ పడుతున్నారు. రేపటి భవిష్యత్ తరానికి మార్గదర్శకంగా ఉండాల్సిన యువత మారకద్రవ్యాలకు దూరంగా ఉంటూ దేశ భవిష్యత్తుకు పటిష్టమైన పునాదులు వేయాల్సిన గురుతర బాధ్యత ఉంది. ఈ సందర్భంగా మారకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్సీ డా.శబరిష్ ఐపిఎస్ ఆధ్వర్యంలో ములుగు ఏరియా హాస్పిటల్ వద్ద నుండి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ టి.ఎస్.దివాకర ఐపిఎస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలో గల వివిధ పాఠశాలల కళాశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్య క్రమంలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న చాలావరకు నేరాలు మత్తు పదార్థాలకు బానిస అయిన వారు చేసినవే అని మత్తు పదా ర్థాలు ఉపయోగించడం ద్వారా యువత తమ యొక్క ఉజ్వల భవిష్యత్తుని కోల్పోతున్నారని యుక్త వయస్సులో తెలిసి తెలియక వివిధ ప్రభావాల వల్ల చెడు అలవాట్లకు ఆకర్షితులు అయ్యే అవకావం ఉంటుందని, చెడు అలవాట్లకు ఆకర్షితులు అయ్యే అవకావం ఉంటుందని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మంచి అల వాట్లను మాత్రమే అలవర్చుకుంటే ఉన్నత స్థాయికి రాగలుగుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ముందస్తుగా డ్రగ్స్‌ను కట్టడి చేయడం, నివారించడం, నిర్మూలించడం అని గంజాయి వంటి మత్తు పదార్థాల సరఫరా ఎక్కడైతే ఉంటుందో సరైన విధంగా సమాచారాన్ని రాబ డుతూ, విస్తృత స్థాయిలో వాహన తనిఖీలు చేయడం జరుగుతుందని, కాలేజిలు, స్కూల్స్ వంటి ప్రాంతాల్లో

## తహసిల్దార్‌ల బదిలీల్లో పైరవీల జోరు

2 లో..

- ఇసుక క్వారీల మండలానికి బదిలీ చేయిస్తే రూ.10లక్షలట
- అశ్వాపురం సీటుపై కన్ను వేసిన తహసిల్దార్
- ఓ మంత్రి అనుచరుడి సిఫార్సుతో నడుస్తున్న తంతు

*ప్రభాతవార్త ములుగు*

త్వరలో తహసిల్దార్‌లో బదిలీలు జరుగుతాయి అన్న ప్రచారంతో పైరవీకారులు రంగంలోకి దిగారు. ప్రధానంగా ఇసుక, మట్టి క్వారీలు ఉన్న మండలాలకు బదిలీ చేయిస్తే సదరు తహసిల్దార్‌లు పైరవీకారుడికి రూ.10లక్షల వరకు నజరానా ఇస్తున్నట్లు ప్రచారం జోరుగా సాగుతోంది. ఇసుక క్వారీలతో పాటు మట్టి ఇతర భూగర్భ గనుల క్వారీలు ఉన్నటువంటి మండలాల్లో గతంలో బాగా సంపాదించుకున్న తహసిల్దార్‌లు కొందరు ఆయా ప్రాంతంలోనే పోస్టింగులు ఇప్పించుకునేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. అదేవిధంగా ఇతర ప్రాంతాల్లో ఇది వరకు పనిచేసిన తహసిల్దార్‌లు కూడా




## 'పోస్టింగ్ ప్లీజ్'

- ప్రభుత్వ శాఖల్లో బదిలీల సందడి
- ఇన్‌కం పోస్ట్ కోసం లాబీయింగ్
- కాంగ్రెస్ నేతల వద్ద అధికారుల క్యూ
- గాడ్‌ఫాదర్లతో సిఫారుసుల కోసం యత్నాలు
- కోరుకున్న చోట పోస్టింగ్ దక్కించుకునేందుకు భారీ ఆఫర్లు
- ఎంత ఖర్చయినా పెట్టేందుకు సిద్ధం
- అధిక ఆదాయం పోస్టులకు ఫుల్ డిమాండ్

వివరాలు 2 లో..



*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

కోరిన చోట పోస్టింగ్ కోసం అధికారుల ప్రయ త్నాలు మొదలయ్యాయి. ఇటీవల పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికలు ముగియడంతో ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన అధికారులు త్వరలో తిరిగి జిల్లాకు రానున్నారు. ఈ నేపథ్యంలో మళ్లీ అనుకూల ప్రాంతాల్లో పోస్టింగ్ కోసం అధికార పార్టీ కాంగ్రెస్

# అడ్డగోలుగా అక్రమ ఫైనాన్స్‌లు

**పరకాల- ప్రభాతవార్త:**

పరకాల పట్టణంలో అక్రమ ఫైనాన్స్‌లు అడ్డగోలుగా కోరలు చాస్తున్నాయి. ప్రజల అవసరాలు ఆసరాగా వడ్డీ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. 100 రూపాయలకు మూడు శాతం నుంచి 10 శాతం వరకు వడ్డీ వ్యాపారం సాగుతోంది. ఒక సంవత్సరంలోనే అసలు లక్ష పెట్టుబడికి లక్ష రూపాయలకు పైగా వడ్డీ రూపంలో లాభం వస్తుండడంతో పట్టణంలో వడ్డీ వ్యాపారుల సంఖ్య పెరిగిపోయిందని సమాచారం. పిల్లల చదువులకు వివా హాలకు, రోగాల పాలైతే ఆసుపత్రి ఖర్చులకు, భూములు, నూతన గృహాల కొనుగోళ్లకు వాయిదాల వారిగా చెల్లిస్తామని వడ్డీ వ్యాపారుల నుంచి డబ్బులు తీసుకోవడం పరిపాటే. ఈ క్రమంలో వడ్డీ వ్యాపారులు చెక్కులు, ప్రామిసరీ నోటు, ఇద్దరి గ్యారంటీల సంతకాలు చేపించుకుంటూ ఉంటారు. తప్ప నిసరి పరిస్థితుల్లో ప్రజలు, తెల్ల కాగితాలు, బంగారం, భూములు, తాకట్టుపై సంతకాలు పెట్టి అప్పు తీసుకుంటూ ఉంటారు.

**-నిత్యం చిరు వ్యాపారులే టార్గెట్....**

పట్టణంలో కూరగాయాలు, పూల, పండ్ల వ్యాపారులు, అంబార్, గుట్కా సిగిరేట్, బెల్ట్ షాపులు, పాన్‌షాప్, చికెన్, మటన్, సెంటర్, చేపల అమ్మకం దారులు చిరు వ్యాపారులే టార్గెట్‌గా పది రూపాయల వడ్డీ వ్యాపారం కొనసాగు తుందని, సమాచారం. ఈ వ్యవహారంలో స్త్రీలే ప్రముఖ పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది.

**-సామాన్యుని జేబులకు చిల్లులు...**

పట్టణంలో ఉపాధి అవకాశాలు లేక రోజు వారి వ్యాపారం చేసుకుంటూ చిరు వ్యాపారులు, సామాన్యులకు తిప్పలు తప్పడం లేదు. వడ్డీ కట్టని వారికి లక్షల రూపాయల అప్పు ఉన్నట్లు న్యాయస్థానాల ద్వారా నోటీసులు పంపించి ఆందోళనకు గురి చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో వడ్డీ వ్యాపారులు నకిలీ జమానత్, సాక్షులను సృష్టించుకొని న్యాయస్థానాలకు హాజరు పరుస్తున్నట్లు సమాచారం. తద్వారా సామాన్యుని జేబులకు చిల్లులు పడే ప్రమాదం ఉంది.

**-ప్రేక్షక పాత్రలో ప్రభుత్వ అధికారులు....**

పట్టణంలో అక్రమ వడ్డీ వ్యాపారం జరుగుతుంటే పోలీస్ శాఖ అధికారులు ప్రేక్షక పాత్ర వహించడపై ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. ఈ వ్యవహారం ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో సంబంధిత ఫైనీన్స్ యజమానుల వల్ల సామాన్యులకు ప్రాణం నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**మొదటి పేజి తరువాయి**

పోలీస్ నిఘాను ఉంచడం జరుగుతున్నదని స్కూల్ కాలేజిల్లో యాంటి డ్రగ్ కమిటిలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలియజేశారు. గంజాయి ఇతర డ్రగ్స్ వంటి మారకద్రవ్యాలు ఉపయో గించిరనట్లు తెలిస్తే వారిపైన క్రిమినల్ కేసులు నమోదు అవు తాయని దానివల్ల ప్రభుత్వ ఉద్యోగానికి ఇతర ఉద్యోగాలకు అనర్హులు కారని, తల్లిదండ్రులకు చెడ్డపేరు తీసుకురాకూడదని విద్యార్థిని, విద్యా ర్థులను కోరారు. మీరు చదువుకునే స్కూల్స్ కాలేజిల్లో డ్రగ్స్ ఉపయో గించినట్టు తెలిస్తే నిస్సందేహంగా పోలీస్ వారికి సమాచారం అందించాలని, సమా చారాన్ని అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచు తామని, సమాచారం అందించిన వారికి రివార్డ్స్ అందజేయబడతాయని ఎస్పీ తెలియజేశారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తే మాదకద్రవ్య రహిత సమాజంగా మార్చవచ్చునని ప్రతి ఒక్కరు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సుశిక్షితుడైన ఒక సైనికుని వలే పోరాడుతూ పోలీస్ శాఖకు సహకరించగలరని విద్యార్థులను జిల్లా ఎస్పీ డా. శబరిష్ ఐపిఎస్ కోరారు.

**- డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించిన వెంకటాపురం సిఐ కుమార్ -**

వెంకటాపురం (నూగురు) మండల కేంద్రంలో బిసి మర్రిగూడెం పంచాయితీ పరిధిలో గల శాంతినగర్ గ్రామంలో డ్రగ్స్ కి గ్రామాల్లో యువత ఎక్కువగా బానిస అవుతున్నారు అనే అంశంపై కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సిఐ కుమార్, ఎస్సై తిరుపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ కుమార్ మాట్లాడుతూ గంజాయికి






యువత ఎక్కువగా బానిస అవు తున్నారని అలాంటి వారు మీ గ్రామంలో ఎవరైనా ఉంటే పోలీస్ శాఖకు తెలియ జేయాలని సిఐ తిరుపతి కోరారు. సిఐ మాట్లాడుతూ మీ గ్రామంలో ఏమేమి సమస్యలు ఉన్నాయని



గ్రామస్తులను అడిగారు. ప్రతి తల్లి తండ్రి తమ పిల్లలు ఎలా ఉన్నారు..? ఏం చేస్తున్నారు..? ఎక్కడికి వెళు తున్నారు...? ఎవరితో స్నేహం చేస్తున్నారు...? అని మీరు వారి భవిష్యత్తు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు. మీ పిల్లలు చెడు మార్గంలో వెళ్లకుండా, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే దిశగా తల్లిదండ్రులు అనుక్షణం అప్రమత్తతో ఉంటూ పిల్లల నడవడిక పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు.

# తహసిల్దార్‌ల బదిలీల్లో పైరవీల జోరు

**ప్రభాతవార్త ములుగు**




ఆదాయ వనరులు ఉన్నటువంటి క్వారీలు ఉన్న మండలాలకు ఎంచుకొని అక్కడ పోస్టింగ్ ఇప్పించుకునేందుకు శాయశక్తుల ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఒక మంత్రి ప్రధాన అనుచరుడి సిఫార్సు ఆదాయ వనరులు ఉన్న ఆయా మండలాలకు తహసిల్దార్‌ల పోస్టింగులు వేస్తారనే ప్రచారం జరుగుతోంది. ఆ అనుచరుడిని ప్రసన్నం చేసుకునేందుకు అతను అడిగిన పైకం చెల్లించి పోస్టింగ్ వేయించుకునేందుకు సదరు తహసిల్దార్‌లు పడరాని పాట్లు పడుతున్నారు. ఇదిలా ఉంటే అశ్వాపురం మండలం తహసిల్దార్ పోస్టు కోసం సదరు పైరవీకారుడు ద్వారా సిఫారసు ఉత్తరం కూడా అతడు పొందాడనే ప్రచారం జరుగుతుంది. అడ్డదారిలో డబ్బు సంపాదించడంలో సదరు తహసిల్దార్‌కు ఇది వరకే రికార్డు ఉందని అతనికి ఈ మండలంలో పోస్టింగ్ లభిస్తే సదరు వ్యక్తి అక్రమ సంపాదనకు అంతు ఉండదని పలు వ్యాఖ్యానిస్తున్నారు. ఇసుక క్వారీలు మట్టి క్వారీలు ఇంకా భూగర్భ ఘనులు కలిగిన మండలాల్లో పోస్టింగ్ ఇప్పిస్తే అడిగినంత డబ్బులో పాటు తహసిల్దార్‌గా ఆ ప్రాంతంలో సదరు మంత్రి అనుచరుడు లేదా ఎమ్మెల్యే అనుచరులకు అన్ని విధాల సహక రిస్తామని కూడా సదరు తహసిల్దార్‌లు హామీలు ఇస్తున్నట్లు ప్రచారం జరుగు తుంది. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ఇసుక, కంకర పుష్కలంగా లభించే అశ్వాపురం, మణుగూరు, పినపాక, చర్ల, దుమ్ముగూడెం, భద్రా చలం మండలాల తహసిల్దార్‌ల పోస్టింగులకు భారీ డిమాండ్ ఉంది. ఇక్కడ ఉత్తి పుణ్యానికే ఆదాయం ఇంటికి చేరుతుంది. ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా పట్టాలు చేయడం, ఇసుక క్వారీలు ఎక్కువగా ఉండడంతో ఇక్కడ భారీగా ఆదాయం వచ్చే అవకాశం ఉంటుంది. ఈ మండలాలలో గతంలో తహ సిల్దార్‌లుగా పనిచేసి కోట్లకు పడగలెత్తిన కొందరు ఉన్నారన్నది బహిరంగమే ... అందుకే ఈ ప్రాంతంలో పనిచేసిన తహసిల్దార్‌లు ఇతర చోట్ల పని చేయడానికి ఆసక్తి చూపరని ప్రజలు అంటున్నారు. రాజకీయ పలుకుబడి కలిగిన నేతల అనుచరులు పైరవీకారుల స్వార్ధం కోసం అవినీతికి అలవాటు పడిన తహసిల్దార్‌లను ఆయా మండలాలకు బదిలీ చేస్తూ ప్రభుత్వ ఆదా యానికి భారీగా గండి పడుతుందని ఈ ప్రాంత ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# పోస్టింగ్ ప్లీజ్

**మొదటి పేజి తరువాయి**

బారులు తీరుతున్నారు. జిల్లా కేంద్రాలైన వరంగల్, హనుమకొండ, ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్, జనగామాల్లో పనిచేసేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు. అయితే ఆదాయం అధికంగా ఉండే కీలక స్థానాల్లో పోస్టింగ్ కోసం కొందరు అధికారులు తీవ్రంగా పోటీపడుతున్నట్లు గుసగుసలు వినపడుతున్నాయి. ఈ ప్రాంతాల్లో కొలువు కోసం ఎంత ఖర్చు చేసేందుకైనా కొందరు అధికారులు వెనుకాడటం లేదని సమాచారం. ఈ క్రమంలో కొన్ని శాఖల్లో అధికారులు కొందరు 'పైసలు కొట్టు.. జాక్ పట్‌పట్టు' అనే విధంగా పైరవీలు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

**నేతల ఆశీస్సుల కోసం..**

అధికార పార్టీల నేతల సిఫార్సు ఉంటే తప్ప తాము ఆశిస్తున్న స్థానాలకు వెళ్లలేమని వారికి తెలుసు. అందుకే కాంగ్రెస్ నేతలను ప్రసన్నం చేసుకునేందుకు బారులు తీరుతున్నారు. కొందరు అధికారులు సెలవు పెట్టి మరీ బదిలీ చేయించుకునే పనిలో నిమగ్నమయ్యారు. మధ్యవర్తులు, పరిచయం ఉండే వారితో కలిసి నేరుగా కాంగ్రెస్ నేతలను సంప్ర దిస్తున్నారు. కొందరు అధికారులు నేతల ఇళ్ల వద్ద పడిగాపులు కాస్తున్నారు.

**వినయ..విధేయ..రామ..**

అధికారంలో ఎవరుంటే ఆ నాయకుల కను సన్నల్లో పనిచేస్తారనే పేరు కొందరు అధికారులకు ఉంది. వీరు తాము కోరుకున్న చోట పోస్టింగ్ దక్కించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా రెవెన్యూ, పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో పోస్టింగ్ పోరు తారాస్థాయికి చేరింది. భూములు, లా అండ్ ఆర్డర్ వ్యవహారం ప్రతిదీ వీరి చేతుల మీదుగా జరగాల్సి ఉండడంతో వినయ..విధేయ..రామ.. అన్నట్లు తమ అదుపాజ్ఞల్లో పనిచేసే వారైతే మంచిదే కదా అని అధికార పార్టీ నేతలు కూడా భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**యమ గిరాకీ..**

రెవెన్యూ, పోలీస్ అధికారులు రాబడి అధికంగా ఉన్న స్థానాల కోసం పోటీ పడుతున్నారు. భూముల విలువ అధికంగా ఉండడంతో తహసీల్దార్లు ఆయా జిల్లా కేంద్రాల సమీప మండల్లాలో పనిచేసేందుకు ఆసక్తి చూపు తున్నారు. ఇంతకు ముందు వరంగల్, హనుమకొండలో పనిచేసి ఇప్పుడు పక్కజిల్లాలో ఉంటున్న తహసీల్దార్లు మళ్లీ వరంగల్, హనుమ కొండ చుట్టపక్కల మండలాలను ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే గతంలో ఉమ్మడి జిల్లాలో ఆర్డీఓ, డీఆర్వోలుగా పనిచేసి ఇక్కడే నివాసముంటున్న కొందుకు అధికారులు ఇక్కడికి రావాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు సమా చారం. అలాగే పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఇన్‌కం పోస్టింగ్ కోసం కొందరు అధికారులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. రియల్ ఎస్టేట్, భూ వివాదాలు, సెటిల్‌మెంట్, ఇసుక, మట్టి దందా, పీడీఎస్ బియ్యం, బెల్టు షాపుల ద్వారా ఆదాయం ఎక్కువగా ఉండడంతో ఈ పోస్టుకు గిరాకీ పెరిగింది. దీంతో కోరుకున్న చోటు దక్కించుకునేందుకు ప్రజాప్రతినిధులు, గాడ్‌ఫాదర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. ఇందుకోసం మనీ ఆఫర్ చేయడం, ఖరీదైన బహుమతి ఇచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారని గుసగుసలు వినబడుతున్నాయి. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తాజా బదిలీలపై ఆసక్తికర చర్చ జరుగుతోంది.

# నాయిని రాజేందర్‌రెడ్డి, తీన్మార్‌మల్లన్న అభినందన సభ

**ప్రభాతవార్త-సుబేదారి:**

హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ భవన్లో టీఎన్జీవో నేతలు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డిని నూతనంగా, ఎన్నికైన శాసనమండలి సభ్యురాలు తీన్మార్ మల్లన్నను ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ మీ ఓట్లతో గెలిచిన నేను మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ తోనే నా విజయం ఖాయం అయిందని అన్నారు. త్వరలో ఉద్యోగుల కడిపికొండా స్థలం పరిష్కారానికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ... మీ అందరి ఓట్లతో మీ ఉద్యోగుల ఓట్లతో నేను ఏమ్ ఎల్‌సిగా గెలిచినని మీ ప్రతినిధిగా పనిచేస్తానని నా గెలుపులో టీఎన్‌జీవోస్ పాత్ర మరువలేనిది అన్నారు. ప్రభుత్వాన్ని నడిపిస్తున్నదని ఉద్యోగులు పేర్కొన్నారు. మీ సమస్యల పరిష్కార బాధ్యత మేము తీసుకుంటామని అన్నారు. మీకు ఇచ్చిన ప్రతి హామిని ప్రభుత్వం త్వరలోనే నెరవేరుస్తుందని అన్నారు. మీ గొంతుకగా మండలిలో పనిచేస్తానని ప్రశ్నించే గొంతుకగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేషన్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘం నాయకులు శ్యాంసుందర్, కత్తి రమేష్, సారంగపాణి, మోయిజ్, లక్ష్మిప్రసాద్, ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు, కార్యదర్శి చైతన్య, మహబూ బాబాద్ కార్యదర్శి నాగరాజు, జిల్లా నేతలు సలీం, చీకటి శ్రీనివాస్, రాజమౌళి, రాజమౌళి, రాజ్యలక్ష్మి, సురేష్, రాజేష్‌ఖన్నా, గోపికృష్ణ, రాంప్రసాద్, రామాంజనేయులు, భరత్, గౌతం, అనుప్, రాజీవ్, ప్రణయ్ తదితరులు ఉన్నారు.

# అటవీ అధికారులను అడ్డుకున్న పోడుదారులు

గూడూరు, జూన్ 26, (ప్రభాతవార్త



మండలంలోని బొల్లెపెల్లి సమీపంలోని అటవీ భూముల్లో ప్లాంటేషన్‌కు ప్రయత్నం చేసిన అటవీ అధికారులను పోడు రైతులు అడ్డుకున్న సంఘటన బుధవారం సాయంత్రం జరిగింది. బొల్లెపెల్లి సమీపంలోని కంపార్ట్‌మెంట్ 1132, 1133లలోని దాదాపు 50 ఎకరాల్లో ప్లాంటేషన్ చేసే లక్ష్యంతో మహబూబాబాద్ అటవీశాఖ అధికారులు తమ ప్రయత్నాలకు తెరలేపారు. ఇందులో భాగంగా మూడు రోజులుగా సదరు భూములను ట్రాక్టర్లతో దున్నించి ప్లాంటింగ్‌కు సిద్ధం చేసే పనులు జరుగుతుండగా బొల్లెపెల్లి, బంచరాయితండా, నాయకపల్లి గ్రామాలకు చెందిన పోడు రైతులు పలువురు ప్లాంటేషన్ పనులను అడ్డుకునే ప్రయత్నం చేసారు. నాలుగు దశాబ్దాలుగా తాము సాగు చేసుకుంటున్న భూముల్లో ప్లాంటేషన్ చేయవద్దంటూ అధికారులతో వాగ్వివాదాలకు దిగారు. పోడు పేరుతో సాగు చేసుకుంటున్నామంటున్న వారికి హక్కు పత్రాలు లేవన్న నెపం చూపుతూ అటవీ అధికారులు ప్లాంటేషన్ పనుల కొనసాగింపు చేస్తున్న క్రమంలో బుధవారం సాయంత్రం మొక్కలను కూడా ఆ ప్రదేశానికి తరలించారు. ఇది గమనించిన రైతులు మరోమారు అధికారులతో వాగ్వివాదానికి దిగి అడ్డుకున్నారు. ప్లాంటేషన్ చేసి తమకు భూములు దక్కకుండా చేయవద్దంటూ ప్రాధేయపడ్డారు. కాగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్లాంటేషన్ చేయక తప్పదని, అటవీ భూములను ఆక్రమించే ప్రయత్నం చేస్తే చర్యలు తప్పవని అటవీ అధికారులు తమ పని తాము ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. బుధవారం ప్లాంటేషన్ ప్రక్రియను అడ్డుకునే ప్రయత్నంతో మొక్కలను అక్కడే ఉంచి వెళ్లిన అటవీ అధికారులు గురువారం వాటిని ప్లాంటింగ్ చేయించనున్నట్లు తెలిసింది. మొత్తానికి ఈ పోడు రగడ ఎంతదాకా వెళుతుందో తెలియని పరిస్థితి నెలకొని ఉంది.

## మాదక ద్రవ్యాల వ్యతిరేక దినం ర్యాలీలు

గూడూరు/కేసముద్రం, జూన్ 26, (ప్రభాతవార్త



మాదక ద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా గూడూరులోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ పాఠశాలల నుండి బస్టాండ్ సెంటర్ వరకు ప్రధాన రహదారిపై ఈ ర్యాలీ జరిగింది. ర్యాలీలో భాగంగా విద్యార్థులు మాదక ద్రవ్యాల వాడకపు వ్యతిరేక నినాదాలు చేసారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిటిసి కత్తి స్వామి, ఎంఎన్ఓ రవికుమార్, హెచ్ఎంలు సదాశివ, సుజాతలతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. కేసముద్రంలో.... కేసముద్రం మండల కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా స్థానిక హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కేసముద్రం మండలాన్ని మాదక ద్రవ్యాల వినియోగ రహిత మండలంగా మార్చుకోవాలని ర్యాలీలో పాల్గొన్నవారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బి రాజు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి

కేసముద్రం, జూన్ 26, (ప్రభాతవార్త

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొని ఉన్న మౌలిక సమస్యలతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఎబివిపి మండల నాయకులు డిమాండ్ చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎబివిపి చేపట్టిన విద్యాసంస్థల బంద్‌లో భాగంగా కేసముద్రం మండలంలో కూడా ఎబివిపి బంద్ పాటించింది. ఈ సందర్భంగా ఎబివిపి నాయకులు పలు పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వల హైస్కూల్, యుపిఎస్‌లో వీధి కుక్కలు తిష్ట వేస్తున్నాయని, దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు భయభ్రాంతులకు లోనవుతున్నారన్నారు. మధ్యాహ్న భోజనం వండేందుకు వంటశాలలు అందుబాటులో లేవన్నారు. మాడల్ స్కూల్‌లో నీటి కొరత నెలకొని ఉందని, ట్యాంకర్లపై ఆధారపడుతున్నారన్నారు. నాణ్యమైన బియ్యం కూడా సరఫరా కావడం లేదని ఆరోపించారు. పాఠశాలలను సందర్శించిన వారిలో ఎబివిపి నాయకులు నవనీత్, సురేందర్, రవి, శ్రీను, రమేష్, మధు పాల్గొన్నారు.



## ముగిసిన బ్రహ్మోత్సవాల సందడి

కేసముద్రం, జూన్ 26, (ప్రభాతవార్త



మండలంలోని అమీనాపురం గ్రామంలోని శ్రీభూనీలా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాల సందడి బుధవారం నాటితో ముగిసింది. ముగింపు వేడుకలో భాగంగా బుధవారం యాగశాలలో నిత్యనిధి హోమాలు, మహాపూర్ణాహుతి, నవ కలశ స్నపనము, చక్రస్నానం, సాయంత్రం ద్వాదశ ఆరాధనలు, ధ్వజపట ఉద్వాసనతో కార్యక్రమాలు ముగించారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ బాధ్యులు ఓలం రాజేశ్వర్‌రావు, బచ్చు పరమేశ్వరావు, అంబటి మహేందర్‌రెడ్డి, కొయగూరి యాకుబ్‌రెడ్డి, చీకటి వెంకట్రామనర్సయ్య, ఓలం కృష్ణుడు, చిదురాల వసంతరావు, బాణాల నాగరాజు, శ్రీరాం సంతోష్ పాల్గొన్నారు.

## గంగారం మండలంలో గుడుంబా దాడులు

### ఇద్దరిని తహసిల్దార్ ముందు బైండోవర్

గంగారం, జూన్ 26, (ప్రభాతవార్త



గంగారం మండలంలోని పూనుగొండ్ల, కామారం, మర్రిగూడెం గ్రామాలలో బుధవారం గుడుంబా దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ ఎస్ఐ రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా 10 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సంఘటనలో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి గంగారం తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ హెచ్‌సి బుచ్చయ్య, సిబ్బంది సుధాకర్ పాల్గొన్నట్లు తెలిపారు.




## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 26 (ప్రభాతవార్త :



కేయూ సమస్యలను తెలుసుకోవడానికి విచ్చేసిన తీన్మార్ మల్లన్నను లైబ్రరీ వద్ద యూత్‌కాంగ్రెస్‌నాయకులు, విద్యార్థులు విద్యార్థి సంఘాల నాయకులు అందరూ కలిసి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా పట్టభద్రుని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ పట్టభద్రు ఎన్నికల్లో తనకు ఓటువేసి గెలిపించిన ప్రతి ఒక్క విద్యార్థి నిరుద్యోగులందరికి కూడా కృతజ్ఞతలుతెలిపారు. అదేవిధంగా యూనివర్సిటీలో ఉన్నటువంటి సమస్యలపై ప్రభుత్వంపై చర్చించి యూనివర్సిటీకి తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కాకతీయుల చెట్లున్నటువంటి టీచింగ్ నాన్‌టీచింగ్ ఖాళీల భర్తీ గురించి కూడా సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే నోటిఫికేషన్ విడుదల తీసే దిశగా మాట్లాడుతానని విద్యార్థులకు, నిరుద్యోగులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొ.వీరన్ననాయక్, డాక్టర్ గజ్జల మల్లేశ్, కేయూ జేఏసీ నాయకులు డాక్టర్ మంద వీరస్వామి, యూత్‌కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అలవల కార్తిక్, పార్టీ సీనియర్‌నాయకులు డా.సురాసికృష్ణ, డా.తీగల ప్రేమ్‌కుమార్, మట్టెడ కుమార్, మేరం సుదాకర్, నరేష్; బండి శ్రీను, బీమా వినయ్‌కుమారన, విద్యార్థినాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక వ్యవస్థలో అధ్యాపకుల పట్ల గౌరవం

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 26 (ప్రభాతవార్త :

సమాజంలో గౌరవప్రదమైన వృత్తి ఏదైనా ఉన్నదంటే అది అధ్యాత్మిక వృత్తి మాత్రమేనని, తల్లిదండ్రుల తరువాత గురువుకు సామాజిక వ్యవస్థలో గౌరవం ఉందని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి అన్నారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జంతుశాస్త్ర విభాగంలో అధ్యాపకురాలుగా పనిచేసిన డాక్టర్ వినీత పదవీ విరమణ కార్యక్రమం విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రిన్సిపాల్ ప్రొ.జ్యోతి మాట్లాడుతూ కిందిస్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ఏ ఉద్యోగం చేసినా పదవీ విరమణ అనేది సర్వసాధారణమైనదని, ఐతే సమాజంలో గౌరవప్రదమైన వృత్తిలో పనిచేశామనే తృప్తి అధ్యాపకులకు ఉంటుందన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డా.పుల్ల రమేష్, శ్రీధర్‌కుమార్ లోధ్ డా.శేషు, డా.కర్ణాకర్, డా.ఫిరోజ్ మాట్లాడుతూ డాక్టర్ వినీత ఒక నిబద్ధత గల క్రమశిక్షణ గల పట్టువిడవని విక్రమార్కుల్లా ధైర్యంగల అధ్యాపకురాలని, అన్యాయాన్ని సూటిగా ప్రశ్నించగల వ్యక్తి వినీత అని కొనియాడారు. అనంతరం జంతుశాస్త్ర విభాగం అధ్యాపకులు డా.లక్ష్మారెడ్డి, డాక్టర్ అచ్చయ్య, డా.బిక్షపతి, డా.బాలకిషన్, డా.శివకుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు డా.వినీత, సత్యనారాయణరెడ్డిని ఘనంగా సత్కరించారు.



# సమ సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

సికిల్ సెల్ అనీమియా, తీవ్ర, అతితీవ్ర పోషణ లోపాన్ని అధిగమించి ఆరోగ్యవంతమైన సమ సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో సికిల్ సెల్ అనీమియా, తీవ్ర, అతితీవ్ర పోషణ లోపాన్ని అధిగమించేందుకు చేపట్టాల్సిన చర్యలపై మహిళా శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 19వ తేది నుండి వచ్చే నెల 3వ తేది వరకు సికిల్ సెల్ అనీమియా బాధితులను గుర్తించేందుకు స్క్రీనింగ్ జరుగుతున్నట్లు తెలిపారు. జిల్లాలో మొదటి, రెండు దశల్లో నిర్వహించిన వైద్య పరిక్షల్లో 24 మందిని గుర్తించామని అన్నారు. మూడవ దశలో 441 పాఠశాలల్లో స్క్రీనింగ్ లక్ష్యం కాగా ఇప్పటి వరకు 326 పాఠశాలల్లోని 262 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించామని, ముగ్గురు విద్యార్థులకు నిర్వహించామని, ముగ్గురు సికిల్ సెల్ అనీమియా లక్షణలున్నాయని అన్నారు. ప్రతి నెలా అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఎత్తు, బరువు పరిశీలిస్తూ పోర్టల్ లో నమోదు చేస్తున్నామని, అట్టి జాబితా ఆధారంగా నిరంతర పర్యవేక్షణతో పోషణలోపాన్ని అధిగమంచేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. అంగన్ వాడి కేంద్రం వారిగా తీవ్ర, అతి తీవ్ర పోషణ లోపాలున్న చిన్నారుల నివేధికలు అందచేయాలని సూచించారు. తీవ్ర, అతితీవ్ర పోషణ లోపం ఉన్న చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు తీవ్ర, అతితీవ్ర పోషణలోపం ఉన్న చిన్నారులు సాధారణ ఆరోగ్య స్థితికి వచ్చే వరకు వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. హిమోగ్లోబిన్, రక్తహీనత వల్ల, తల్లిదండ్రులు ఇద్దరూ సికిల్ సెల్ అనీమియా బాధితులైతే సంక్రమణ ద్వారా పిల్లలు వ్యాధికి గురవుతున్నారని అలాంటి వ్యక్తులు వ్యాధిద రాకుండా ముందస్తు జాగ్రత్తలు, వైద్య సేవలు తీసుకోవాలని ఆయన తెలిపారు. సికిల్ సెల్ అనిమియా నిర్మూలనకు 0-40 సంవత్సరాల వయస్తు వారిని లక్ష్యంగా చేసుకొని అవగాహన కార్యక్రమాలు, వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సికిల్ సెల్ అనిమియా వైద్య పరీక్షలు నిర్వహణకు 2700 ర్యాపిడ్ కిట్లు అందుబటులో ఉన్నాయని అన్నారు. సికిల్ సెల్ అనిమియా గిరిజన గ్రామాల్లో ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున అట్టి గ్రామాలపై మరింత ఫోకస్ చేయాలని శిశు సంక్షేమ, వైద్య, గ్రామీణాభివృద్ధి అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్రతి వారం, నెలా నిర్వహించే సమావేశాల్లో పెద్ద ఎత్తున సికిల్ సెల్ అనీమియాపై అవగాహన కల్పించాలని తద్వారా తగు జాగ్రత్తలు పాటిస్తూ వైద్యసేవలు అందించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. వ్యాధి సోకిన వారిలో రక్తహీనత,దీర్ఘకాల కామెర్లు కీళ్ళు, ఛాతీ ,నడుము వద్ద తీవ్రమైన నొప్పులు, చేతులు మరియు కాళ్ల వాపు, యుక్తవయసు లేదా పెరుగుదలలో జాప్యం, తరచుగా ఇన్ఫెక్షన్, దృష్టి సమస్యలు సంభవిస్తాయని ఆయన పేర్కొన్నారు. సికిల్ సెల్ వ్యాధిని సమూలంగా తొలగించాలనే లక్ష్యంతో చేస్తున్న ఈ ప్రయత్నంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, జడ్పి సిఈఓ విజయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ అధికారి నాగేశ్వరరావు, డిపిఓ నారాయణరావు, బిసి సంక్షేమ అధికారి శైలజ తదితరులు పాల్గొన్నారు.

# సరదాగా మొదలయ్యి, వ్యసనంగా మారి జీవితాలను నాశనం చేసేదే డ్రగ్స్ భూతం

## -జిల్లా సీనియర్ సివిల్ జడ్జీ, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జయరాం రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

విద్యార్థి దశ అనేది మనిషి జీవితంలో చాల ముఖ్య పాత్ర పోషిస్తుందని, యవ్వన దశలో మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే సర్వం కోల్పోయి జీవితంలో ఇబ్బందులు పడాల్సి వస్తుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ సివిల్ జడ్జీ మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కాలేజీలో న్యాయ అవగాహన కార్యక్రమం జరిగింది. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జడ్జి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ...డ్రగ్స్ జోలికి పోవద్దని విద్యార్థులకు సూచించారు. డ్రగ్స్ అనేవి మొదట సరదాగా అలవాటు అయ్యి అదే వ్యసనంగా మారుతుందని అన్నారు.డ్రగ్స్ వాడుతున్నంతసేపు మనస్సు హాయిగా ఉన్నప్పటికి దీర్ఘకాలికంగా చాలా ఇబ్బందులు వస్తాయన్నారు. మానసికంగా, శరీరకంగా మనిషి కుంగి పోతాడని, జడ్జి అన్నారు. డ్రగ్స్ కి ఎవరైనా బానిసలైతే డ్రగ్ డి అడిషన్ సెంటర్ లను ఆశ్రయించాలని అన్నారు. గంజాయి ని పూర్తి స్థాయిలో అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జడ్జి హితవు పలికారు. ఎవ్వరికి ఆపద వచ్చినా జిల్లా న్యాయసేవాధికార సంస్థను నేరుగా సంప్రదించాలని జడ్జి సూచించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ కి వ్యతిరేకంగా జడ్జి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మెరుగు రవీందర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. ప్రియాంక, కళాశాల ప్రిన్సిపల్ సూర శ్యామ్ ప్రసాద్, జాతీయ సేవ సంస్థ (ఎన్.ఎస్.ఎస్) ప్రోగ్రాం ఆఫీసర్ సంధ్య, విద్యార్థులు, కళాశాల సిబ్బంది, న్యాయసేవాధికా సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# సామాజిక న్యాయానికి పునాదులు వేసిన మహనీయుడు చత్రపతి సాహు

చిట్యాల, జూన్ 26, ప్రభాతవార్త




దేశంలో బీసీ వర్గాల అభివృద్ధికి రిజర్వేషన్లు కల్పిస్తూ సామాజిక న్యాయానికి పునాదులు వేసిన మహోన్నత వ్యక్తి చత్రపతి సాహు మహారాజ్ అని ఏవైఎన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య అన్నారు. మండల కేంద్రంలో మండల అధ్యక్షులు సరిగోమ్ముల రాజేందర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య హాజరై మాట్లాడారు. రిజర్వేషన్ల పితామహుడు చత్రపతి సాహు మహారాజ్ అని స్పష్టం చేశారు. ప్రభుత్వ పరంగా కొనసాగుతున్న అనేక సదుపాయాలు, హక్కులు 19వ శతాబ్దంలోనే కొల్లపూర్ ప్రజలకు అందించారని గుర్తు ఏప్రిల్ 2న సింహాసనం అధిష్టించిన సాహు మహారాజ్ అన్ని కులాలకు వసతి గృహాలను ఏర్పాటు చేసి, పాఠశాలలను ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. వెనుకబడిన కులాలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి సంచలనాత్మక ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. ఆయన ఆశయ సాధన కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు గుర్రపు రాజేందర్, ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గొల్కొండ సురేష్, నాయకులు పుల్ల ప్రదీప్, రాజమౌళి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర బృందం

కాటారం, జూన్ 26, ప్రభాతవార్త



కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కేంద్ర బృందం బుధవారం సందర్శించింది. ఆసుపత్రి లో వివిధ విభాగాలను సందర్శించి అందుతున్న సేవలను గూర్చి రోగులను అడిగి తెల్సుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృంద సభ్యులు డాక్టర్ అనురాధ మేడోజు (సీనియర్ రీజనల్ డైరెక్టర్), డాక్టర్ పర్వీన్ సుల్తానా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మధుసూదన్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ ప్రమోద్ కుమార్, డాక్టర్ నాగరాని, స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక, డిపిఓ చిరంజీవి, డిస్ట్రిక్ క్వాలిటీ మేనేజర్ భానుప్రకాష్, సిహెచ్ఓ నిర్మల, హెచ్ వి పద్మావతి, సరళ మరియు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# కాటారం వార్త

కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

# ఏబీవీపీ బంద్ విజయవంతం

భూపాలపల్లి, జూన్26, ప్రభాతవార్త



ప్రభుత్వ, ప్రవేట్ విద్యా సంస్థలకు ఏబీవీపీ బుధవారం బంద్‌కు పిలుపు ఇవ్వగా విజయవంతంగా ముగిసింది. ఏబీవీపీ పిలుపు మేరకు ముందస్తుగా ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలు బంద్ సందర్భంగా స్కూల్స్‌కు సెలవు ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలలను ఏబివిపి నాయకులు బంద్ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ నక్క శివాజీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల విద్యా రంగం పట్ల మొండి వైఖరి అవలంబిస్తుందని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని, టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు తరుణ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

## -బిఆర్ఎస్ పార్టీ ప్రమాద భీమా చెక్కులు పంపిణీ చేసిన పుట్ట మధూకర్

కాటారం/మహాముత్తారం, జూన్ 26, ప్రభాతవార్త



కాటారం మండలం దామెరకుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కనుకుట్ల సమ్మయ్య, మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామానికి చెందిన గంద్ర కిషన్ రావు లు ప్రమారంలో మరణించగా బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాధ భీమా ఇన్సూరెన్స్ కంపెనీ నుండి మంజూరైనా చెక్కులను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆదేశాల మేరకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షల చెక్కులను వారి కుటుంబ సభ్యులకు మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అందజేశారు.

# కాటారం మండలంలో ఏబివిపి బందు విజయవంతం

కాటారం, జూన్ 26, ప్రభాతవార్త

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఏబివిపి భూపాలపల్లి నగర కార్యదర్శి రాజా బాబు ఆధ్వర్యంలో కాటారం మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు విద్యారంగ సంస్థలను బుధవారం స్వచ్ఛందంగా బంద్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న తోటి కార్యకర్తలు పాల్గొని మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల, విద్యారంగం పట్ల మొండి వైఖరి చూపిస్తుందని, వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని ఎంఈఓ, డీఈవో పోస్టులను భర్తీ చేయాలని, సరైన సమయంలో పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబివిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించాలి

**-సిపిఐ ఆధ్వర్యంలో వినూత్న నిరసన**

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

పెరిగిన నిత్యవసర దరలను నియంత్రించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం హనుమకొండ అంబేద్కర్ సెంటర్‌లో పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో వినూత్న నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత నెల రోజులుగా నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటినా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలతో పాటు పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలు పెరిగి సామాన్యులకు మోయలేని భారంగా మారందని అన్నారు. ప్రస్తుతం కూరగాయల ధరలు కూడా ఆకాశాన్నంటాయని ధరలు విపరీతంగా పెరిగిన పలకులు మాత్రం చోద్యం చూస్తున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే పెరిగిన ధరలను నియంత్రించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోలి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు, కొట్టెపాక రవి, రాసమల్ల దీనా, కామెర వెంకటరమణ, కుండె నర్సయ్య, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.




## ఉత్కంఠ భరితంగా సాగిన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ స్పోర్ట్స్ మీట్

ప్రభాతవార్త-బాలసముద్రం:



గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పోర్ట్స్ మీట్ 2024లో భాగంగా ఆర్ట్స్ కాలేజ్‌లో బుధవారం ఉదయం క్రికెట్ ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠ భరితంగా సాగింది. కెమెరామెన్స్-9 వర్సస్ యంగ్ ఎలక్ట్రానిక్ మీడియా జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్లో క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్ వేసి గ్రేటరన వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న యంగ్ ఎలక్ట్రానిక్ మీడియా జట్టు,15 ఓవర్లతో 3 వికెట్ల నష్టానికి 117 పరుగులు చేసింది. ఓపెనర్‌గా బరిలోకి దిగిన తిరుపతి 38 బాల్స్‌లో 56 పరుగులు సాధించి నాటౌట్‌గా నిలిచారు. అనంతరం బ్యాటింగ్ చేసిన కెమెరామెన్స్-9 జట్టు 9 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 121 పరుగులు చేసి ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించారు. 17 బాల్స్ ఎదుర్కొని 39 రన్స్ చేసి 1 వికెట్ తీసిన మున్నా కెమెరామెన్స్ 9 జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాచ్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గోకరపు శ్యాం, బొడిగే శ్రీను, జాయింట్ సెక్రెటరీ వలిశెట్టి సుధాకర్, పోడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు భరత్, శ్రీకాంత్, నయీంపాషా, జర్నలిస్టు నేతలు గడ్డం రాజిరెడ్డి, బీఆర్ లెనిన్, కక్కెర్ల అనిల్ కుమార్, గడ్డం కేశవమూర్తి, మస్కపురి సుధాకర్, స్టాఫ్ రిపోర్టర్లు, బ్యూరోలు, జర్నలిస్టులు, కెమెరామెన్లు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వత్రిరేక దినోత్సవ ర్యాలీ

ప్రభాతవార్త-సుబేదారి:

బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ ఏసీబీ కే.దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాళోజి జంక్షన్ నుండి సుబేదారి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుబేదారి సీఐ సత్యనారాయణరెడ్డి, హనుమకొండ సుబేదారి ఇన్‌స్పెక్టర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## గ్రామపంచాయతీ కార్మికుల కలెక్టరేట్ ధర్నా

**-బకాయి వేతనాలు ఇవ్వాలని డిమాండ్**

ప్రభాతవార్త-సుబేదారి:




తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర యూనియన్ పిలుపుమేరకు బుధవారం రోజున కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు ఒక్కో గ్రామపంచాయతీలో ముడు నెలల నుండి 12 నెలల వరకు జీతాలు బకాయి ఉన్నాయని, ఇప్పటికే మండల అధికారి దృష్టికి తీసుకెళ్లినప్పటికి ఫలితం లేకపోవడంతో, కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు విడుదల చేయాల్సిన నిధులతో జాప్యం వల్లే జీతాలు ఆగుతున్నాయని, కింది స్థాయి అధికారులు చెబుతున్నప్పటికి, ఆగితే జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాలలో నిధులు రాక జీతాలు ఆగాలి కానీ, కొన్ని గ్రామపంచాయతీలో ఇచ్చుకుంటూ కొన్ని గ్రామ పంచాయతీలు ఆపడం ఎంతవరకు సరైనదన్నారు. పనిభారం పెరిగి ఇచ్చే అరకొర జీతాలు నెలల తరబడి బకాయి పడడం వల్ల అప్పులు తెచ్చుకొని కుటుంబాలు గడుపలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే కలెక్టర్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలని లేనట్లయితే ఛలో ప్రజాభవన్, హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపడుతామని కార్మికులకు ఉద్యోగ భద్రత పిఎఫ్, ఈఎస్ఐ వారంతపు పండగ, సెలవులు ఇవ్వాలని ప్రమాదబీమా సౌకర్యం 10లక్షలు కల్పించాలని, తదితర సమస్యలను దశల వారిగా పరిష్కారం చేయకపోతే కార్మికుల మరో సమ్మె పోరాటానికి వెనుకాడరని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు చాగంటి వెంకన్న, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గబ్బెట యాకయ్య, పల్లె రామనన, ఎండి షబ్బీర్, బి.గట్టయ్య, డి.రాములతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాడాలి

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

డ్రగ్స్ దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాడాలని జిల్లా కలెక్టర్ డా.సత్యశారదా అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినయోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ మాంనూర్ నుండి ఆర్డీవో కార్యాలయం వద్ద గల జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ బాలుర కలెక్టర్ సంధ్యారాణి, డీసీపీ రవీందర్‌లతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో సాక్ష్యం స్పష్టంగా ఉంది. నివారణ పెట్టుబడి అనే అంశంపై జరిగిన సమావేశంలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హైమావతి, సంబంధిత శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.




## టిజిఎస్ఆర్‌టిసి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనకమిటీ

ప్రభాతతవార్త- బాలసముద్రం:



రాష్ట్ర డిప్యూటి జనరల్ సెక్రటరీ, వరంగల్ రీజియన్ ఇంచార్జి యం.శేఖరయ్య అధ్యక్షతన వరంగల్ రీజియన్ ఆరానఈటసి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. ఈ కార్యక్రమమునకు రాష్ట్ర నాయకులు పరిశీలకులుగా పాల్గొన్నారు. అధ్యక్షులుగా దేవేందర్, కార్యదర్శిగా కే.నాగయ్య, ట్రెజరర్‌గా మురళి, కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కమిటీ మర్యాదూర్వకంగా వరంగల్ నూతన రీజినల్ మేనేజర్‌ని కలిశారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన రీజినల్ మేనేజర్‌ని కలిసిన ఎన్ఎంయూ రీజినల్ కమిటీ

ప్రభాతవార్త-బాలసముద్రం:



టిజిఎస్ఆర్‌టిసి వరంగల్‌కి నూతనంగా వచ్చిన వరంగల్ రీజినల్ మేనేజర్ విజయభానుని నేషనల్ మజ్దూర్ యూనియన్ వరంగల్ రీజినల్ కార్యదర్శి యాకస్వామి ఆధ్వర్యంలో వరంగల్ రీజినల్‌లోని వివిధ డిపో నుంచి వచ్చిన అధ్యక్ష కార్యదర్శులతో నూతన రీజినల్ మేనేజర్‌కి శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. రీజినల్ మేనేజర్‌ని కలిసిన వారిలో కొండల్ రెడ్డి, కరుణాకర్, శంకర్, రమేష్, వైఆర్ మూర్తి, టిఎస్ కుమార్, జ్యోతన్ రెడ్డి, జీకే స్వామి, రఘువీర్, భిక్షపతి, ఎన్‌విఎం చారి తదితరులు పాల్గొన్నారు.

## న్యూవిజన్ ఆలకహాల్ డ్రగ్స్ డి అడిక్షన్ సెంటర్ ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం హనుమకొండ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పోలీస్ ఎక్సైజ్, వైద్య సిబ్బందితో మమేకమై న్యూవిజన్ ఆలకహాల్ డ్రగ్స్ డి అడిక్షన్ సెంటర్‌కి చెందిన డైరెక్టర్ ఎ.సురేందర్‌రావు, కౌన్సిలర్ కుమార్, సెంటర్ సిబ్బంది, వారి వద్ద రికవరి అయి నూతన జీవితాన్ని గడుపుతున్న 40మంది పేషంట్లు పాల్గొని సమాజాన్ని మత్తు పదార్థాల వల్ల కలిగే హానికరమైన విషయాల గురించి వివరించి దిగ్విజయంగా ర్యాలీని నిర్వహించారు. సంబంధించిన విషయాలను వివరించారు.



# ములుగులో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ దినోత్సవం



ములుగు పట్టణంలో భారీ ర్యాలీ
జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్
ములుగును డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలి
డ్రగ్స్‌కు బానిస కావడంతో జీవితాలు కోల్పోతారు
యువతీ యువకులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి
మాదక ద్రవ్యాలు అమ్మిన కొన్న చట్టపరంగా చర్యలు
ములుగు జిల్లా పరిపాలనాధికారి దివాకర టి.ఎస్
ములుగు సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ డా. శబరీష్

**ములుగు, జూన్ 25, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, జిల్లా ఎస్పీ డా. శబారీష్‌ల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగింది. అదనపు కలెక్టర్ పి. శ్రీజ, ఏఎస్పీ మహేష్ బాబా సాహెబ్ గీతే లతో కలిసి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్న ఈ ర్యాలీ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుండి జిల్లా కలెక్టరేట్ వరకు కొనసాగింది. ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో జరిగింది. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను తెలియజేస్తూ, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీలో విద్యార్థులు, అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులతో మాదక ద్రవ్యాల గురించి చెడు వ్యసనాల గురించి తనకు ఎదురైన చేదు అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థినీ విద్యార్థుల పట్ల తమ తల్లిదండ్రులు తమ పిల్లలపై పెట్టుకున్న ప్రేమ ఆప్యా యత, నమ్మకంను నిలబెట్టుకోవాలని సూచించారు. డ్రగ్స్‌కు అలవాటైన వారు వారి జీవితాన్ని నాశనం చేసుకుంటూ ఉన్నారని విద్యార్థులకు





ఇంకా ఎంతో భవిష్యత్తు ఉందని, జీవితంలో వారు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, జీవితంలో అన్ని రంగాలలో ముందంజలో సాగాలని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన జరిగి నష్టాలను విద్యార్థులలో, ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. డ్రగ్స్‌ను అరికట్టడంలో ప్రభుత్వానికి మనమంతా బాధ్యత గల పౌరులుగా పూర్తి స్తాయిలో సహకరించాలని పేర్కొన్నారు. మనిషి జీవితం 15 ఏళ్ల నుండి 35 ఏళ్ల వరకు చాలా ముఖ్యమైనదని, జీవితాన్ని మలుచుకునే ఈ వయసులో మాదక ద్రవ్యాలకు బానిస కావటం వలన జీవితాలు నాశనం అవుతాయని, ఆలోచన మందగించే ఏదైనా విషంతో సమానమని, అందువల్ల యువత డ్రగ్స్‌ను వినియోగించవద్దని అన్నారు. జిల్లాలో మత్తు మందులు అనేవి కనబడకూడదని, పిల్లల పట్ల తల్లిదండ్రులు పరిశీనా చేస్తూ జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ములుగు జిల్లా ఎస్పీ డా. శబారీష్ మాట్లాడుతూ ఎక్కడైతే గంజాయి సరఫరా ఉంటుందో దానిపై ఫోకస్ పెట్టాలని స్కూల్ మరియు కాలేజీలో ఎవరైతే మత్తు పదార్థాలకు అలవాటు పడి బానిసలు అవుతున్నారో అలాంటి వారిని గుర్తించి అధికారులకు తెలియజేయాలని అన్నారు. జీవితంలో చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారు తప్పక దొరుకుతారని, అలాంటి వారిపై క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, మాదక ద్రవ్యాలు అమ్మినా, రవాణ చేసిన, వాటిని కొనుగోలు చేసిన చట్టపరంగా శిక్షార్హులని ఎస్పీ పేర్కొన్నారు. మాదక ద్రవ్యాలు అనేవి పెద్ద ట్రాప్ అని, వాటి కోసం యువత యత్నించకూడదని అన్నారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు అమ్మిన, సరఫరా చేసిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మాదక ద్రవ్యాలు అమ్మిన, సరఫరా చేసినా చట్టరీత్య 6 నెలల నుండి ఏడాది వరకు జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనినా, డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# ములుగు సిఐ, ఎస్సైని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

శాంతి భద్రతల పరిరక్షణలో
తమ వంతు సహకారం అందిస్తాం
బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ
నాయకులు భూక్య జంపన్న నాయక్




**ములుగు, జూన్ 25, ప్రభాతవార్త :** ములుగు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఇటీవల బాధ్యతలు చేపట్టిన వి. శంకర్‌ను, ఎస్.ఐ సిహెచ్. వెంకటేశ్వర్‌రావును బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు సిఐ, ఎస్సైలను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ మాట్లాడుతూ ములుగు సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ప్రజలకు రక్షణ కవచంలా ఉండే పోలీసులు నిరంతరం ప్రజలు ప్రశాంతంగా ఉండేందుకు కృషి చేస్తారని తెలిపారు. తమ ప్రాణాలకు తెగించి ప్రజలకు రక్షణ కల్పించే పోలీసులను ప్రజలు ఎనలేని గౌరవం ఇవ్వాలని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫ్రెండ్లీ పోలీస్ ప్రవేశపెట్టిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వీరబోయిన రాజెందర్ (రిటైర్డు ఆర్మీ), గుండారపు రాజు, నాజర్ ఖాన్ సోషల్ మీడియా, అన్నారపు నాగార్జున్, గుగులోతు రామల్, జరుపుల రాజు, భూక్య సతీష్, తాండ్ర వినోద్, చిన్నబోయిన లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యంధార పర్యాటనికి అనుమతిలేదు

## సిఐ బండారి కుమార్

**వెంకటాపురం(నూగూరు),జూన్26,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముత్యంధార జాలపాతం పర్యటనకి అనుమతి లేదని పర్యాటకులు, గ్రామస్తులు గాని అటువైపుగా వెళ్ళవద్దని అతిక్రమించిన వారిపై శాఖపరమైన చర్యలు ఉంటాయి అని సిఐ బండారి కుమార్ అన్నారు.భుధవారం నాడు వీరభద్రవరం గ్రామంలో మండలస్థాయి అధికారులు అవగహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా గ్రామస్తులతో ముత్యంధార జాలపాతం వద్దకు వెళ్ళడం నిషేధించబడింది అని గ్రామస్తులు ఎవరు వాహనాల ద్వారా గాని,వివిధ ప్రాంతాల నుండి వచ్చే పర్యాటకులకి గాని గైడ్ చేయవద్దని దీనికి గ్రామస్తులు అందరు సహకరించలన్నారు. అలా కాకుండా ఎవరైన దానిని ఉపక్రమించి పర్యటనకు నవాకరించిన,వెళ్ళిందుకు ప్రయత్నించిన చర్యలు తప్పవు అన్నారు. ఈకార్య క్రమంలో జెడ్పిటీసి పాయం రమణ,



ఎస్సైకోప్పుల తిరుపతిరావు, తాహశీల్దార్ వీం ॅభద్రప్రసాద్, ఎంపిడివో రాజేంద్రప్రసాద్, ఎంపివో హన్మంతరావు, అటవీశాఖ సెక్షన్ అధికారి వంటకాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

# సికిల్ సెల్ వ్యాధిని అంతమొందించాలి

## అడిషనల్ కలెక్టర్ పి. శ్రీజ



**ములుగు, జూన్ 25, ప్రభాతవార్త :** సికిల్ వ్యాధిని సమాజం నుండి తరిమి వేయాలని ములుగు అడిషనల్ కలెక్టర్ పి.శ్రీజ అన్నారు. ములుగు కలెక్టర్ ఆదేశం మేరకు ములుగు కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో బుధవారం డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్య ఆధ్వర్యంలో సికిల్ సెల్ వ్యాధిపై జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన అదనపు కలెక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ సమాజం నుండి సికిల్ సెల్ అంతమొందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ వ్యాధి ఎక్కువగా గిరిజన ప్రాంతాలలో ఉంటుందని, రక్త పరీక్షలు నిర్వహించి రోగ నిర్ధారణ చేసి చికిత్సలు అందించాలని అన్నారు. ఈ వ్యాధిని 2047 వ సంవత్సరం వరకు నిర్మూలించడమే లక్ష్యంగా భారత ప్రభుత్వం పెట్టుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధి పై సమాజంలోని అందరికి అవగాహన కల్పించడం జరుగుతుందని, తద్వారా ఈ వ్యాధిని రాకుండా నివారించవచ్చునని పేర్కొన్నారు. జూన్ 19 నుండి జూలై 3 వరకు జిల్లాలో రక్త పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిని స్వరూప, జిల్లా ఎడ్యుకేషన్ ఆఫీసర్ జి. పాణిని, సికిల్ సెల్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పోరిక రవీందర్ నాయక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఏబివిపి విద్యా సంస్థల బంద్ విజయవంతం

## ములుగు జిల్లా కన్వీనర్ మేడుదుల మమన్

*ములుగు, జూన్ 25, ప్రభాతవార్త :*



ఏబివిపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ములుగు జిల్లా వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ బుధవారం విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ములుగు జిల్లా కన్వీనర్ మేడుదుల మమన్ మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. గత ప్రభుత్వాలలో ఎలాంటి సమస్యలు అయితే ఉన్నాయో అవే సమస్యలు ఇంకా ఉన్నాయన్నారు. పేద, మద్యతరగతి గ్రామీణ విద్యార్థులు అనేక మంది ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారని, పరిస్థితులకు భయపడి వారి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లకు పంపుతున్నారని తెలిపారు. దీనిని ఆసరాగా చేసుకుని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం అధిక ఫీజలు వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించాలని, విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బంద్‌కు సహకరించిన పాఠశాలల యాజమాన్యాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మేడారంలో దొంగల ముఠా కలకలం

**-జనసంద్రంగా మారుతున్న జాతర పరిసరాలు**
**-వేలాదిమంది భక్తులతో కిటకిటలాడుతున్న గద్దెలు**
**-పోలీసుల నిఘా లేకపోవడంతో రెచ్చిపోతున్న దొంగలు**
**-అభద్రతా భావానికి గురవుతున్న భక్తులు**

*మేడారం, ప్రభాతవార్త :*

ఆసియా ఖండంలోనే అతిపెద్ద మహాజాతర జరిగే ప్రదేశంగా పేరుగాంచిన మేడారంలో రోజురోజుకు భక్తులు పోటెత్తుతున్నారు. భక్తుల రద్దీ పెరగడానికి అదునుగా చేసుకుని దొంగల ముఠా రంగ ప్రవేశం చేసింది. బుధ, గురు, ఆదివారాలలోనే కాకుండా వేలాది మంది భక్తులు తరలి వస్తున్నారు. కానీ ప్రస్తుతం ప్రతిరోజు వేలాదిమంది భక్తులు వస్తున్నారు. దీంతో గద్దెల ప్రాంతం



కిటకిటలాడుతుంది. ఇదే అదునుగా చేసుకుని దొంగల ముఠా జాతరలో హల్‌చల్ చేస్తుంది. గుట్టు తెలియని ఈ దొంగల ముఠా సంచరించే ఏరియాలుగా గద్దెల ప్రాంతం, ఐటిడిఏ క్యాంపు కార్యాలయం, చిలకలగుట్టకు వెళ్లే రోడ్డు, జంపన్నవాగు ప్రాంతం ఏరియాలలో భక్తులు రద్దీగా ఉంటారు. తొక్కిసలాట జరగడంతో భక్తులకు భద్రత కల్పించే వారు లేకపోవడంతో



ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పెద్ద ఎత్తున దొంగల ముఠా జనసంద్రం గల ఏరియాలలో సంచరించి దొంగతనాలకు పాల్పడుతున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. దేవతల దర్శనంలో మహిళలు నిమగ్నమైన సమయాన్ని గమనించిన దొంగలు మెడలో గల పుస్తెలత్రాడు, బంగారు గొలుసులు



లాక్కెళ్లడం చేస్తున్నారు. ఈ విషయాన్ని గమనించి మహిళలు కేకలు వేస్తే మందిలో దొరకకుండా పోతున్నారు. ఇదిలా ఉండగా మగవాళ్ళ వెనుక జేబులోని పాకెట్లు కొట్టేయడం జరుగుతుంది. ఆ పరుసులో వేలాదిరూపాయలు ఉన్నట్లయితే అదే కాకుండా ఏటీఎం కార్డులు తీసుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొరుగు జిల్లాల నుంచే కాకుండా తెలంగాణ ప్రాంతంలోని ములుగు జిల్లాల్లోని పలు మండలాలకు చెందిన వేలాదిమంది భక్తులు వస్తున్నారు. వాజేడు, వెంకటాపురం, గోవిందరావుపేట, చిన్నబోయినపల్లి ములుగు జిల్లాలోని పలు మండలాలకు చెందిన భక్తులకు చెందిన వస్తువులు దొంగల ముఠా దొంగలించినట్లు తెలిపారు. వెంకటాపురంకు చెందిన ఒక మహిళ మెడలో గొలుసు లాగడంతో ఆమె గట్టిగా పట్టుకుంది. గొలుసు తెగి సగం చేతిలో ఉండగా మిగతా సగం లాక్కెళ్లడం జరిగింది. ఓ వ్యాపారం జేబులో రూ.50వేలు పాకెట్‌లో ఉండగా



దైవదర్శనం సమయంలో దొంగలించారని కన్నీటి పర్యంతం అయ్యారు.

**-భక్తుల్లో అభద్రతా భావం ?**

మేడారం వచ్చిన భక్తుల్లో అభద్రతా భావం నెలకొందని తెలిపారు. పోలీసుల నిఘా కరువైందని ఆరోపిస్తున్నారు. వేలాదిమంది భక్తులతో రద్దీగా ఉంటున్న జాతర ప్రాంగణం పరిసరాలు కిటకిటలాడుతున్నాయి. గద్దెలు, చిలకలగుట్ట, జంపన్నవాగు స్నానాల ఘట్టాలు, కళ్యాణకట్టలు భక్తుల రద్దీ ఉన్నచోట దొంగల బెడద ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండోమెంట్ అధికారులు, పోలీసు జిల్లా అధికారులతో మాట్లాడి మేడారంలో పోలీసు పహరా ఏర్పాటు చేయించాలని కోరుతున్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం

*డిండి,జూన్ 26 ప్రభాతవార్త*

డిండి మోడల్ స్కూల్‌లో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బల్మూల ప్రేమ్‌కుమార్ విమర్శించారు. ఈమేరకు బుధవారం డిండిలో విలేకరులతో మాట్లాడుతూ మోడల్‌స్కూల్‌లో 125మంది విద్యార్థులు ఉంటే అందులో దాదాపు 100మంది ఫెయిల్ అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎంతో చరిత్రకలిగిన ఈ పాఠశాల గత రెండు,మూడు సంవత్సరాల నుంచి పూర్తిగా వైఫల్యం చెందుతుందన్నారు. దీనిపై ఉన్నతాధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని ఎడల ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని హెచ్చరించారు.

## 12 మందిపై కేసు నమోదు

*చింతలపాలెం జూన్ 26 ప్రభాతవార్త*

మండలపరిధిలోని శోభనాద్రిగూడెం, పీక్లానాయక్‌తండా గ్రామాలకు చెందిన 12 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సైదిరెడ్డి బుధవారం తెలిపారు. వివరాల్లోకి వెళితే పాత శోభనాద్రిగూడెం గ్రామంలోని చెరువు మట్టిని టిప్పర్లతో తరలిస్తుండటంతో ఆర్అండ్ ఆర్ శోభనాద్రిగూడెం గ్రామం వద్ద దేశినేని రామారావు తన వర్గీయులతో కలిసి మట్టి టిప్పర్లను ఆపారు. మట్టి తోలుకుంటున్న లకావత్ సైదులు, అతని వర్గీయులు అక్కడకు చేరుకొని ఎందుకు తన టిప్పర్లను ఆపావని రామారావును అడుగుతున్న క్రమంలో ఇరువర్గాల మధ్య వాదోపవాదాలు పెరిగి ఘర్షణకు దారి తీసింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకొని ఇరు వర్గాల మధ్య జరుగుతున్న ఘర్షణను ఆపారు. ఘర్షణకు పాల్పడని ఇరు వర్గాలకు చెందిన 12 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

*చింతలపాలెం జూన్ 26 ప్రభాతవార్త*

మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్ఐ సైదిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని జువారి పరిశ్రమలో మాదక ద్రవ్యాల నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఇండ్లలోని పిల్లలు మత్తుకు బానిస కాకుండా జాగ్రత్తలు పాటించి వారినిగమనించాలన్నారు. ఎవరైనా గంజాయి, లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగంలాంటి చర్యలకు పాల్పడినట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు, మహిళలపై నేరాలు, సైబర్ క్రైమ్ నిర్మూలన కొరకు ప్రజలందరు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ యజమానులు, కార్మికులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఏటూరునాగారం వార్త



మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## మత్తుతో యువత బానిసకావాద్దు

*వెంకటాపురం(నూగూరు),జూన్26,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా పలుచోట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు స్థానిక జిల్లా పరిషత్




ఉన్నత పాఠశాలలో విద్యార్థులకి సిఐ బండారి కుమార్,ఎస్సై కోప్పుల తిరుపతిరావులు మాట్లాడుతూ మత్తుపదార్థాలకి బానిసకావద్దు అని సమాజంలో జరిగే నేరాలు అన్నింటికి చాలవరకు ఇవే కారణం అని వాటి బారిన పడి యువత వారి బంగారు భవిష్యత్‌ని నాశనం చేసుకోవద్దు అన్నారు.అలాగే వైద్యాధికారి భవ్యశ్రీ అద్వర్యంలో చోక్కాల్లో అవగహన ర్యాలీ నిర్వహించారు ఈసందర్భంగా అమె మాట్లాడుతూ మత్తుపదార్థాలకి యవత దూరంగా ఉండాలి అని వాటి వలన అరోగ్యం దెబ్బతినడంతోపాటు మానసిక సంబందిత వ్యాదులకి గురి అవుతారు అని గ్రామస్తులకి అవగహన కల్పించారు. అలాగే స్వచ్ఛంధ సంస్థ కాఫేడ్ వారి అద్వర్యంలో బీసి మర్రిగూడెంలో అవగహన ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకి మత్తుపదార్థాల వలన సంభవించే అనర్థాలను గ్రామస్తులకి వివరించారు ఈకార్యక్రమల్లో ఉపాద్యా యులు బోల్లె శ్రీనివాసరావు,జి వెంకటేశ్వర్లు,జివి సత్యనారయణ, జయరామ్, కాపేడ్ నిర్వహకులు హనుమంతు,కామేష్,ఇందిర,ఉష తదితరులు పాల్గోన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

*కట్టంగూర్, జూన్ 26,ప్రభాతవార్త*

మండలంలోని అయిటిపాములలో బిఆర్ఎస్ మండల నాయకులు బెల్లి సైదులు చిన్నారులను బుధవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆశీర్వదించారు.ఈ సందర్భంగా జరిగిన పలువురు నాయకులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో జడ్పటిసి తరాల బలరామ్, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, గుండగోని రాములుగౌడ్, నల్లమాద సైదులు, ఎడ్ల పురుషోత్తంరెడ్డ, వడ్డె సైదిరెడ్డి, పెద్ది బాలనర్సింహగౌడ్, బెల్లి సుధాకర్ తదితరులు ఉన్నారు.

## మాదక ద్రవ్య నిర్మూలన దినోత్సవ ర్యాలీ

*డిండి, జూన్ 26,ప్రభాతవార్త*

మాదక ద్రవ్యాలరహిత సమాజం కోసం విద్యార్థులు, యువత నడుం బిగించాలని డిండి సబ్ ఇన్‌స్పెక్టర్ రాజు పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలో జాతీయ మాదక ద్రవ్య నిర్మూలన దినోత్సవం సందర్భంగా పోలీస్‌శాఖ, ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఎస్ఐ రాజు పాల్గొని మాట్లాడారు.ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే ప్రమాదాలను గురించి అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా జూన్ 26న ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఉపాధ్యాయులు, పోలీస్‌సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ర్యాలీ నిర్వహించారు.



# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-మత్తు పదార్థాల విక్రయం, రవాణా చేయడం చట్ట వ్యతిరేకం...**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**-విద్యార్థులు, యువత మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**-అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ర్యాలీ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా శిశు వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలిని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ కూడలిలో మానవహారం నిర్వహించి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తుకు అలవాటు పడి విలువైన నిండు జీవితాన్ని పాడుచేసుకోవద్దని అన్నారు. మాదక ద్రవ్యాలు అలవాటు వల్ల అవయవాలు దెబ్బ తిని ఆరోగ్యం దెబ్బతిని కాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడతారని అన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు సేవించే వ్యక్తులు మానసికంగా కృంగిపోతారని, నాడి వ్యవస్థ మొత్తం దెబ్బతిని ఆరోగ్యం క్షిణించి పోతుందని తెలిపారు. జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైనదని యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేయాలన్నారు. ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు పాటిస్తూ చక్కగా చదువుకొని దేశానికి గొప్ప పేరు తీసుకురావాలని సూచించారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లల



వ్యవహార శైలిని పరిశీలిస్తూ ఉండాలని మత్తు పదార్థాలు అలవాటు పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం మత్తు పదార్థాలపై ఉక్కు పాదం మోపిందని విద్యార్థి దశ నుంచి మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జూన్ 26వ తేదిన అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించడం వల్ల శారీరకంగా మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటారని యువత, విద్యార్థులు గంజాయి తదితర మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల మానసిక స్థితి సరిగా లేక నేరాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. క్షేత్రస్థాయిలో విద్యార్థులు యువత గంజాయి మత్తు పదా ర్థాలు సేవిస్తే జరిగే అనర్థాలపై అవగాహన కలిగి వుండాలనీ ఎక్కడైనా గంజాయి, మత్తు పదార్థాలు సేవించే వ్యక్తులు గాని విక్రయించే వ్యక్తుల వివరాలు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి నాగేశ్వరరావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్, ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డ్రగ్ రహిత జీవన శైలిని అనుసరిస్తానని, డ్రగ్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంలో భాగ స్వామిని అవుతానని అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రతిజ్ఞ చేపించారు.

# లింగ నిర్ధారణ చట్టరిత్యా నేరం

**-జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి**

*మహబూబాబాద్,జూన్26,ప్రభాతవార్త*

లింగనిర్ధారణ చట్టరిత్యా నేరమని మహబూబాబాద్ జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి అన్నారు. బుధవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో కమిటీ చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ బాలికల పట్ల వివక్షత, ఎంటిపి చట్టం, ఇతర ప్రభుత్వ విభాగాలు, స్వచ్ఛంద సంస్థలతో కలసి అవగాహణ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. గర్భిణీ స్త్రీలు పరీక్షల నిమిత్తం లింగ నిర్ధారణ కోసం, అబార్షన్ కోసం అర్హతలేని వైద్యుల వద్దకు వెళ్లి తమ ప్రాణాలకు ప్రమాధం తెచ్చుకోవద్దన్నారు. ఎంటిపి చట్టం ప్రకారం ప్రత్యేక పరిస్థితుల్లో అర్హులైన వారికి అబర్షాన్‌కి గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో అవకాశం కల్పించారన్నారు. స్కానింగ్ సెంటర్ల నిర్వహకులు చట్టం నియమాలకు లోబడి పరీక్షలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో బాలికల నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాల్లో అడ్వైజరి కమిటీ ప్రత్యేక శ్రద్ధ వహించి క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్షా సమావేశాలు నిర్వహించాలన్నారు. చట్టాన్ని ఉల్లంఘిస్తున్న వారి వివరాలను టోల్‌ఫ్రీ నెంబర్‌లు 104, 1098, 100కి తెలియజెయాలన్నారు. ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ల నిర్వహకులు ప్రతి నెల 5వ తేదీ లోపు



ఫామ్ ఎఫ్ ప్రతులను జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యా లయంలో సమర్పించలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటి డియంహెచ్‌వో అంబరీష, ప్రొగ్రాం అధికారి డాక్టర్ బిందుశ్రీ, సిడబ్ల్యూసి చైర్‌పర్సన్ నాగ వాణి, గైనకాలజిస్ట్‌లు డాక్టర్ జ్యోత్స్న, పిల్లల వైద్యులు డాక్టర్ జగదీశ్వర్, డిపిఆర్‌ఓ ప్రేమలత, డిప్యూటి మాస్‌మీడియా అధికారి కె.ప్రసాద్, డిసిపిఓ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


# జాడేలేని చినుకు

**మొదటి పేజి తరువాయి**

దేవుడా కరుణించ వయ్యా అంటూ దీనంగా ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది.మృగశిర కార్తె ఆరంభంలో వర్షాలు కురవడంతో ఈ ఏడాది పంటలు పుష్కలంగా పండుతాయని వరుణ దేవుడుపై గంపెడు ఆశతో రైతులు పత్తి పంట సాగు చేశారు.రైతునేస్తం కోసం ఎదురుచూస్తూ..ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేసి పత్తి పంట సాగు చేశారు.ప్రస్తుతం పత్తి పంట సాగు చేసి సుమారు నెలరోజులు గడుస్తున్నా చినుకు పడకపోవడంతో అన్నదాతలు అయో మయానికి గురవవుతున్నారు.పరకాల డివిజన్‌లోని నడికూడ, శాయం పేట, ఆత్మకూర్, దామెర, పరకాల మండలాల్లో నల్లరేగడి భూ ములు అధికంగా ఉండడంతో పత్తి పంట సాగుచేశారు.ప్రస్తుతం వరుణుడి జాడ కనిపించకపోవడంతో అన్నదాతల పరిస్థితి మూలిగే నక్కపై తాటి కాయ పడ్డ చందంగా మారింది.గ్రామాల్లో రైతులు తమ చంటి పిల్లలతో వ్యవసాయ పొలాలకు వెళ్లి పిల్లపాపలతో కలిసి మొక్కకు మొక్కకు నీరు పోస్తున్న దృశ్యాలు కలిచి వేస్తున్నాయి.పొలాల్లో విత్తనాలు విత్తిన రైతులు ప్రస్తుతం వర్షం జాడ లేకపోవడంతో మొలిచిన మొక్కలు వాడు మొహం పడు తుండడంతో రైతులు పంటను యొక్క దశలోనే(తొలగిస్తూ) గుంటు కలతో చదును చేస్తున్నారు.వరుణ కరుణించవయ్యా అంటూ రైతులు చిన్నారులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు.మృగశిర కార్తి ఆరంభంలో వర్షాలు కుర వడంతో రైతులు పంట సాగు చేశారు.జులై 15వరకు పత్తి పంట సాగు విస్తీర్ణం పెరిగే అవకాశముందని వ్యవసాయ అధికారులు తెలిపారు.రైతులు పత్తి పంట సాగు చేశారని విస్తారంగా వర్షాలు కురిసే వరకు పత్తి విత్తనాలు పొలాల్లో పెట్టవద్దని సూచించారు.వర్షాలు కురువని కారణంగా మొలక దశలో ఎండిపోతున్నాయని పేర్కొన్నారు.రైతులు వచ్చే నెల 15 వరకు పత్తి పంట సాగు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.

# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

*నర్సంపేట, జూన్ ప్రభాతవార్త*



చిన్నారిని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు.బుధవారం నర్సంపేట మండల కాంగ్రెస్ పార్టీ క్లస్టర్ ఇన్చార్జి ఖాంపెల్లి వీణ-విజేందర్ రెడ్డి దంపతుల కూతురు ప్రహర్ష నూతన వస్త్రాలంకరణ ఫంక్షన్‌కి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై చిన్నారి చిట్టితల్లిని ఆశీర్వదించారు.

# జనగామ జిల్లాను ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాలి

**- మత్తుపదార్థాలు వాడకం, విక్రయాలకు పాల్పడిన కఠినచర్యలు**

**- పిల్లలందరూ మత్తుకు దూరంగా ఉండాలి**

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా పిలుపునిచ్చారు. బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లాకేంద్రంలోని నెహ్రూపార్కు వద్దగల కామాక్షి ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీలు అంకిత్‌కుమార్ శంఖ్వార్, భీం శర్మ, నర్సయ్య, డీడబ్ల్యూఓ జయంతి, డీఈవో కె.రాము, డీఎంహెచ్‌ఓ హరీష్‌రాజ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటున్న వేళ వాటిని అరికట్టడానికి ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసైతే సమాజానికి చాలా ప్రమాదమని, ప్రధానంగా ఈ మాదకద్రవ్యాలు మనిషి యొక్క ఆలోచనా పరిజ్ఞానం, ఆలోచించే విధానం తగ్గిపోతాయని, దీంతో వ్యక్తి యొక్క ఆలోచనా పరిపక్వతను, సామర్థ్యాన్ని హరించేస్తాయని పేర్కొన్నారు. అలాగే అతిగా మొబైల్‌ఫోన్ వాడకం కూడా విద్యార్థుల ఏకాగ్రతను నశింప చేస్తుందని, దేశంలో మొత్తం నాలుగుకోట్ల మంది ఈ మత్తుకు బానిస అయ్యా రని తెలిపారు. అదేవిధంగా మద్యపానం, ధూమపానం కూడా దీనికిందకు వస్తాయని, జిల్లాలో ఉన్న ప్రతీ ఒక్కరూ కూడా ఇలాంటి బాని సత్వం నుంచి బయటకు రావాలని సూచించారు. ఇందుకోసం మనందరం సమిష్టిగా కృషిచేయాలని, ఎవరైనా ఈ మత్తు పదార్థాలను ఉపయోగించినా, క్రయవిక్రయాలు చేసినా తమ దృష్టికి తీసుకరావాలని, అలాంటి వారిపై చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్తుకు పిల్లలందరూ దూరంగా ఉండాలని కోరారు. అలాగే జిల్లాలో చాలా చోట్లలో ధూమపానం ఎక్కువగా ఉందని, దీనివల్ల ఊపిరితిత్తులక్యాన్సర్, పొగాకు క్యాన్సర్ బారినపడే అవకాశం ఉందని, ఇలాంటి చెడు అలవాట్లకు అందరూ దూరంగా ఉండాలని, దీనికి అందరూ సమన్వయంతో కృషిచేయాలని కోరారు. అలాగే అన్ని మండల కార్యాలయాల్లో ప్రతీ ఒక్క విద్యాసంస్థలో ఈ టోల్‌ఫ్రీ నంబర్-14446ను ప్రదర్శించాలని, దీనిపై విస్తృత స్థాయి ప్రచారం గావించి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం డీసీపీ రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలనకు అందరం ప్రతిజ్ఞ చేయాలని, జిల్లాలో మత్తుపదార్థాల నిషేధానికి కృషి చేయాలని, ప్రతీ బడిలో వారంలో ఒకరోజు విద్యార్థుల బ్యాగ్‌లను తనిఖీ చేయాలని, గుట్కా, గంజాయి, మద్యపానం, బెట్టింగ్, పేకాట ఇవన్నీకూడా దీనికిందకి వస్తాయని, పిల్లల పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ శ్రద్ధ వహించాలని సూచించారు. పిల్లల్లో ఏమైనా మార్పు కనిపిస్తే వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వాలని తెలిపారు.



అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనకు జిల్లా కలెక్టర్, డీసీపీ, ఏసీపీలు ఇతర అధికారులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అదేవిధంగా సెల్ఫీపాయింట్, సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వ హించారు. మాదకద్రవ్యాల నిషేధానికి మిషన్ పరివర్తన కింద పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. అంతకుముందుగా జిల్లా కలెక్టర్, డీసీపీ, ఏసీపీలు ఇతర అధికారులు మిషన్ పరివర్తన కింద స్థానిక చౌరస్తా నుంచి నెహ్రూపార్కు వరకు మానవహారం ఏర్పాటు చేసి కామాక్షి ఫంక్షన్‌హాల్‌కు అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈకార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ ప్రభావతి, రిసోర్స్ పర్సన్ డాక్టర్ సిద్దారెడ్డి, ఎఫ్ఆర్‌ఓ, కమ్యూనిటి మొబిలైజర్, సీడీపీవోలు, ఎస్ఐలు, సీఐలు, సఖి సిబ్బంది, ఆశాలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, వివిధ పాఠశాలల,కళాశాలల విద్యార్థులుపాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### -వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

వరంగల్,ప్రభాతవార్త:

మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేకంగా దినోత్సవం పురస్కరించుకుని జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఆర్టీవో కార్యాలయం వద్ద గల జ్యోతి భా పూలే తెలంగాణ బీసీ బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల నుండి వరంగల్ మాంనూర్ గ్రామం వరకు నిర్వహించిన ర్యాలీను అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీసీపీ రవీందర్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ సత్య శారదా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా సైనికుల్లా పోరాడతామని ఉద్యోగులు, ప్రజలు, యువకులు, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జ్యోతిభా పూలే తెలంగాణ బీసీ బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల ఆవరణలో సాక్ష్యం స్పష్టంగా ఉంది.. నివారణ పెట్టుబడి అనే అంశంపై ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచి



చెడు అలవాట్లకు, ఆలోచనలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాలు ఆరోగ్యంపై ప్రభావం చూపించి, మనిషి ఆలోచన శక్తిని నాశనం చేస్తాయని, ఆ ప్రభావంలో మనిషి విచక్షణ కోల్పోయి పలు నేరాలకు, అసాంఘిక కార్యకలాపాలకు కారణమవుతారని తెలిపారు. విద్యార్థులు మాదక ద్రవ్యాల జోలికి పోకుండా చదువుపై దృష్టిసారించి తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమా ధికారి హైమావతి, మామునుర్ ఏసీపీ తిరుపతిరావు, టాస్కోర్స్ సిఐ రాజు, జ్యోతిబా పూలే పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, ఇతర అధికారలు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధికి సమగ్ర ప్రణాళిక

### -ఎమ్మెల్యే దొంతి మధవరెడ్డి

నర్సంపేట, జూన్ 26, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణాభివృద్ధికి, మౌళిక సదుపాయాల కల్పనకు సమగ్రమైన ప్రణాళికతో ముందుకు పోతున్నామని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుదవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే ప్రభుత్వపరమైన గ్యారంటీలను అమలు చేయడంలో నర్సంపేట డివిజన్‌లో ముందంజలో ఉన్నా మన్నారు. అదేవిధంగా పట్టణాభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళిక రూపొందించుకున్నామని ఇప్పటికే ప్రభుత్వం ఫలాలను పలువురు లబ్ధిదారులకు అందించడంలో ముందుకు పోతున్నా మన్నారు. ముఖ్యంగా పట్టణ వాసు లకు నీటి సమస్య లేకుండా చేస్తామని ఇందుకోసం ఖానా పురం మండలం అశోక్‌నగర్ గ్రామంలో ఉన్న డీఫ్లోరైడ్ ప్రాజెక్టును ఉపయో గించుకోవడంలో గత ప్రభుత్వం విఫలమైందన్నారు. పట్టణవాసుల అవస ˇరాలను దృష్టిలో పెట్టుకొని డీఫ్లోరైడ్ వాటర్ ప్లాంట్‌ను పునరుద్ధరించాలనే ఉద్దేశంతో అసెంబ్లీ సమావేశాలలో ముఖ్యమంత్రి మంత్రుల దృష్టికి పోయామని ఇందుకోసం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించి రూపాయలు 6 నుంచి 10 కోట్లు మంజూరి చేస్తామని హామి ఇచ్చారని ఇలాంటి ప్రాజెక్టుల అనుమతి కోసం రాష్ట్ర వ్యాప్తంగా నిధులు కేటాయించారని ఇందులో నర్సంపేటకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి రూపాయలు 8 కోట్లు మంజూరి ఇచ్చారని ఇందుకోసం ప్రతిపాధనలు ప్రభుత్వానికి పంపగా పనులు చేసేందుకు టెండర్ ప్రక్రియను ప్రారంభించామని మరో 20 రోజుల్లో ప్రాజెక్టు పనుల పునరుద్దరణ కొనసా గుతుందన్నారు. నర్సంపేట పట్టణ వాసులకు నిరంతరం నీటి సరఫరా అందించాలంటే 70లక్షల లీటర్ల నీటి సామార్థ్యం గల ఫ్లోరైడ్ ట్యాంక్ అవసరం ఉంటుందని ప్రస్తుతం 30 లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకులు ఉన్నాయని ఇటీవల 6 లక్షల లీటర్ల కెపాజిటి కలిగిన ట్యాంకు నిర్మాణం పూర్తి చేశామని రాభోయే రోజుల్లో పూర్తిస్థాయిలో నీటిని సరఫరా చేసేందుకు ట్యాంకులు నిర్మిస్తామన్నారు. ముఖ్యంగా పట్టణంలో డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణం అంతర్గత రోడ్ల నిర్మాణం



చేపట్టాల్సిన అవసరం ఉందని ఇందు కోసం రూపాయలు 40 కోట్ల నిధులకు ప్రతిపాధనలు పంపా మన్నారు. ఇట్టి నిధులతో ఇంటర్నల్ రోడ్లు డ్రైనేజీ సీసీ రోడ్లు నిర్మిస్తామన్నారు. ద్వారకపేట గ్రామం నుంచి పట్టణంలోని నెహ్రూ బొమ్మ వరకు డ్రైనేజీతో పాటు రోడ్డు నిర్మాణం, అదేవిధంగా ప్రస్తుత ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి మహబూబాబాద్ బైపాస్ రోడ్డు వరకు డ్రైనేజీ నిర్మాణంతో పాటు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాధనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపామన్నారు. అదేవిధంగా పట్టణం లోని మాదన్నపేట రోడ్డు నుంచి నాగుర్లపల్లి, మాద న్నపేట, బాంజిపేట, చంద్రయ్యపల్లి, కొండా యిల్‌పల్లి, నల్లబెల్లి, నందిగామ, రేలకుంట మీదుగా మహ్మద్‌గౌస్‌పల్లి వరకు డబుల్‌రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాధనలు సిద్ధం చేశామని త్వరలో ప్రభు త్వానికి పంపిస్తామన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో స్థానిక ప్రజా ప్రతినిధి అనాలోచిత విధానాల వల్ల నిర్మించిన భవనాలను పునరుద్దరించడం కోసం ప్రణాళికలు సిద్ధం చేసి ఆ భవనాలను పూర్తి చేసి వాటిని ఉపయో గంలోకి తెస్తామన్నారు. ఈ సమా వేశంలో పిసిసి సభ్యులు పెండెం రామానంద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# గెస్ట్‌హౌస్‌ను సీజ్ చేసిన బల్దియా అధికారులు

### అనుమతులు లేకుంటే చర్యలు తప్పవు
### గ్రేటర్ వరంగల్ సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్
### వార్తా కథనానికి స్పందన

పోచమ్మ మైదాన్, జూన్ 26, ప్రభాతవార్త

వరంగల్ నగర పరిధి ఎల్‌బి నగర్‌లో ఎలాంటి వ్యాపార అనుమతులు లేకుండా నివాసాల మధ్య నిర్వహిస్తున్న ఎఎస్ గెస్ట్ హౌస్‌ను బల్దియా శానిటేషన్ అధికారులు బుధవారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య ఆరోగ్యాధికారి డా.రాజేష్ మాట్లాడుతూ నగర పరిధి ఎల్‌బి నగర్‌లో వ్యాపార అనుమతులు పొందకుండా అనధికారికంగా అతిధి గృహం నిర్వహించడమే కాకుండా కాలనీ ప్రజలకు ఇబ్బందులు కలుగ జేస్తున్నారనే ఫిర్యాదులు అందినందున జిడబ్ల్యుఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు శానిటేషన్ అధికారులు దాడి చేసి తెలంగాణ పురపాలిక చట్టం -2019లోని సెక్షన్ 264 ప్రకారం సీజ్ చేసినట్టు తెలిపారు. అనుమతులు లేని కారణంగా నోటీసులు అందజేయడం జరిగిందని, అయినప్పటికీ ట్రేడ్ లైసెన్సు పొందకుండా



వ్యాపారం చేస్తున్నారని, అందుకే సీజ్ చేయడం జరిగిందని, అనుమతులు లేకుండా వ్యాపారం చేసే వారి దుకాణాల్ని మూసివేసే అధికారం మహానగర పాలిక సంస్థకు ఉందని, నగరంలో వ్యాపారాలు కొనసాగించే వారు అనుమతులు పొందడం తప్పని సరి అని సిఎంహెచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్ వైజర్ సాంబయ్య, శానిటరీ ఇన్స్‌పెక్టర్ ధరంసింగ్‌తఓ పాటు జవానులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో ఆర్టీసీ బస్సుల్లో డిజిటల్ సేవలు

ప్రభాతవార్త-బాలసముద్రం:

తెలంగాణలో త్వరలో ఆర్టీసీ డిజిటల్లోకి అడుగుపెట్ట బోతోంది.ఎందుకంటే మరికొన్ని రోజుల్లోనే ఆర్టీసీ బస్సుల్లో డిజిటల్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిందుకు ప్రక్రియను స్పీడప్ చేసింది ఆర్టీసి.ఆర్టీసీ బస్సు ల్లోనూ గూగుల్ పే, ఫోన్ పే, డెబిట్, క్రెడిట్, పేటీఎం వంటి స్వైపింగ్ పేమెంట్స్ విధానాలతో టికెట్లను జారీ చేయనున్నారు. సాధా రణంగా బస్సు టికెట్ల జారీలో చిల్లర భయం ఉంటుంది.ఈ విషయంలో కండక్టర్లు నానా తిప్పలు పడుతుంటారు.ఇలాంటి పరిస్థితుల్లో ఆన్‌లైన్ చెల్లింపులను ప్రోత్సహించి టికెట్ జారీ చేయడానికి ఆర్టీసీ అధికారులు కసరత్తు షురూ చేశారు.




## యోగా గురువును అభినందించిన కలెక్టర్ సత్య శారదా

వరంగల్, ప్రభాతవార్త:



వరంగల్ జిల్లా ఇల్లంద గ్రామానికి చెందిన ప్రముఖ యోగా గురువు పోశాల శ్రీనివాస్ యోగాలో అందిస్తున్న విశేషసేవలను టీవీ గుర్తించి వరల్డ్ రికార్డ్ యూనియన్ సంస్థ వారు యోగాలో వరల్ రికార్డ్ సర్టిఫికెట్‌ని అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా యోగా గురువు శ్రీనివాస్‌ను వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం అభినందించారు. గత 25 సంవత్సరాలుగా సుమారు 160 గ్రామాలలో 2,50,000 మందికి యోగాలో శిక్షణను ఇస్తూ, అనేక సామాజిక, సాంఘిక సేవా కార్యక్రమాల్లో విశేషమైనటువంటి కృషి చేసిన శ్రీనివాస్ అభినందనీయుడని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని, సమాజ హితం కోసం నేటి సమాజంలో ఇలాంటి వ్యక్తులు ఉండడం చాలా సంతోషకరమని కలెక్టర్ తెలియజేశారు. ఈ సందర్భంగా యోగా గురువు శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ఉదయయం, సాయంత్రం ఒక గంట పాటు యోగ చేయాలని, యోగాతో సంపూర్న ఆరోగ్యం లభిస్తుందని తెలియజేశారు. ఈ అవార్డు కోసం ప్రపంచ వ్యాప్తంగా 6 లక్షల మంది పోటీ పడగా వరంగల్ జిల్లా నుండి యోగాలో వరల్డ్ రికార్డు తనకు రావడం అదృష్టంగా భావిస్తున్నాని తెలియజేశారు. రాబోయే రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత చొరవ తీసుకొని విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరు యోగా సాధన చేసే ఏర్పాట్లు చేయగలిగితే ఆరోగ్యవంతమైన నవ సమాజ నిర్మాణం జరుగుతుందని యోగా గురువు శ్రీనివాస్ తెలిపారు

## నేడు మంచినీటి సరఫరా బంద్

### పోచమ్మ మైదాన్ ప్రాంతంలో ప్రధాన పైపులైన్‌కు మరమ్మతులు

పోచమ్మ మైదాన్, జూన్ 26, ప్రభాతవార్త

వరంగల్ దేశాయిపేట ప్రతాప రుద్ర ఫిల్టర్ బెడ్ పరిధిలో ఇటీవల మరమ్మతు పనులు పూర్తి చేసి నీరు వదిలిన క్రమంలో బుధవారం పోచమ్మ మైదాన్ ప్రాంతంలో ప్రధాన పైప్‌లైన్‌కు లీకేజీ ఏర్పడినందున ఆ మరమ్మతు పనులు కొనసాగుతున్నందున గురువారం నీటి సరఫరా ఉండదని ఫిల్టర్ బెడ్ పరిధిలోని ప్రాంతాల ప్రజలు సహకరించాలని బల్దియా ఈఈ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఫిల్టర్‌బెడ్ పరిధిలోని ప్రాంతాలైన దేశాయిపేట, కొత్తవాడ, ఆటో నగర్, పోచమ్మ మైదాన్, ఎల్‌బి నగర్, కాశీబుగ్గ, కంటి హస్పిటల్, ఎంజిఎం ఆస్పత్రి ఏరియా, కెఎంసి, మట్టెవాడ, వరంగల్ చౌరస్తా, బట్టల బజార్, సంతోషి మాతా కాలనీ ఏరియా, హంటర్ రోడ్డు, చార్‌బౌలి, గోవింద రాజుల గుట్ట, క్రిస్టి యన్ కాలనీ, లేబర్ కాలనీ, ఎస్ఆర్‌టి ఎనుమాముల, ఆరేపల్లి, కొత్తపేట, గొర్రెకుంట, కీర్తినగర్, పైడిపల్లి, మొగిలి చర్ల, ధర్మారం ప్రాంతాల్లో ఒకరోజు నీటి సరఫరా ఉండదని ప్రజలు గమనించి సహకరించాలని ఈఈ కోరారు.

## ప్రధాన పైప్‌లైన్ పనులు పరిశీలించిన నగర మేయర్

పోచమ్మ మైదాన్, జూన్ 26, ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని పోచమ్మ మైదానంలో జరుగుతున్న మంచి నీటి ప్రధాన పైప్‌లైన్ మరమ్మతు పనులు నగర మేయర్ గుండు సుధా రాణి బుధవారం పరిశీ లించారు. ఈ సందర్భంగా మేయర్ ప్రధాన కూడలి అయినందున అలాగే రెండు రోజులుగా నీటి సరఫరా నిలిపేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, యుద్ధ ప్రాతిపదికన పైప్‌లైన్ మరమ్మతు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మేయర్ వెంట స్థానిక కార్పొరేటర్లు బస్వరాజు కుమార స్వామి, సురేష్ జోషి, బల్దియా అధికారులు, స్థానిక నాయకులు ఆడెపు రవీందర్ పాల్గొన్నారు.

# శ్రీపతిపల్లిలో సీలింగ్ భూమిపై అధికారుల క్షేత్రస్థాయి విచారణ

*చిల్పూరు, జూన్ 26 ప్రభాతవార్త :*

చిల్పూరు మండలం శ్రీపతిపల్లి గ్రామంలో రెవెన్యూ అధికారులు బుధవారం సందర్శించి సీలింగ్ భూములపై క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. ఈసందర్భంగా చిల్పూరు మండలంలో కొన్నిరోజుల నుంచి భూమిసమస్యపై బాధిత రైతులు ఎమ్మెల్యే కడియం శ్రీహరికి విన్నవించగా ఎమ్మెల్యే శ్రీహరి స్పందించి ఆర్డీఓకు ఫోన్‌చేసి విచారణ చేసి బాధితులకు న్యాయంచేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా మండలంలోని శ్రీపతిపల్లి గ్రామానికి ఆర్డీవో వెంకన్న, ఎమ్మార్వో సరస్వతి రెవెన్యూ అధికారులు సందర్శించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. ఈసందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ 40మంది పేదలకు ప్రభుత్వం ఒక్కొక్కరికి ఒక ఎకరం చొప్పున కేటాయించగా కొంతమంది బతుకుదెరువుకోసం వేరేప్రాంతానికి వెళ్లారని, ఐతే స్థానిక నాయకులు అందరికి పట్టా పాస్‌బుక్‌లు ఇప్పిస్తామని చెప్పి 40మంది వద్ద డబ్బులు వసూలుచేసి 34మందికి మాత్రమే పట్టాలు ఇప్పించారన్నారు.



మిగతా వారికి సాదాబైనామాలో, పట్టాలు వేరేవారి పేరుపై చేయించి అమ్ముకున్నారని అధికారులకు తెలిపారు. అదేవిధంగా 34మందిలో కూడా చాలామందికి ఒక ఎకరం పట్టా కావాలి కానీ 20గుంటలు పట్టాచేసి మిగతా 20గుంటలు వేరేవారికి అమ్ముకున్నారని తెలియచేశారు. విచారణ అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ సాదాబైనామాలో ప్రభుత్వ భూములు పట్టాలు మార్చడానికి వీలులేదన్నారు. ఒకవేళ సాదాబైనామాలో పట్టాలు మార్చినట్లయితే పట్టాలు రద్దుచేసి మీకు న్యాయం చేస్తానని బాధిత రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్‌మీడియా నాయకులు రంగురమేష్, గ్రామశాఖ అధ్యక్షుడు పొలబోయిన నరేష్, మోతె మహేష్; కావటిరాజు, దున్నపోతుల వెంకటయ్య, మోతె రజనీకార్, పోతుగంటి పోషయ్య, టేకులపల్లి కొమురయ్య, మోతె ఉపేందర్, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు, నాణ్యమైన విద్య అందించాలి

*పాలకుర్తి, జూన్ 26 ప్రభాతవార్త :*



పాలకుర్తి మడలం విస్నూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలల అక్రమ ఫీజులు అరికట్టి ఫీజునియంత్రణ చట్టం తీసుకరావాలని, పాఠశాల విద్యలో నెలకొన్న ఇతర సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు ఏబీవీపీ పిలుపునిచ్చింది. గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఏబీవీపీ చుట్టుపక్కల విద్యార్థులకు కూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యా మౌళిక సదుపాయాల గురించి తెలియచేసి విద్యార్థుల సంఖ్యను పెంచాలని కోరారు. బీజేపీ జిల్లా ఐటీ, సోషల్‌మీడియా కన్వీనర్ శ్రీనివాసరావు, రాము, వెంకటేశ్, సాయికిరణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ముట్టడికి బయలుదేరిన యువజన కాంగ్రెస్‌నాయకులు

*పాలకుర్తి, జూన్ 26 ప్రభాతవార్త :*

నీట్‌పరీక్ష పత్రాలు లీక్ అవ్వడానికి నిరసనగా జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బివి. శ్రీనివాస్ పిలుపుమేరకు నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి సూచన మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనరెడ్డి పిలుపు మేరకు బుధవారం జరిగే పార్లమెంట్ ముట్టడికి నియోజకవర్గం నుంచి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్‌నాయక్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్‌నాయకులు ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్, పెద్దవంగర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బిసు హరికృష్ణ, తొర్రూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పయ్యావుల ప్రవీన్, కొడకండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు దూదిమెట్ల యాలన్న, బానోతు అభిరాం ఉన్నారు.



# పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలి

*నెక్కొండ, జూన్ 26, ప్రభాతవార్త*




పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని నెక్కొండ మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా నిర్వహించిన అనంతరం సిపిఐ నెక్కొండ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు మాట్లాడుతూ పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రణ చట్టం తీసుకువచ్చి అదుపు చేయాలని సామాన్య ప్రజలకు కూరగాయాలు, నిత్యవసర వస్తువులు, పప్పు దినుసుల ధరలు పెరిగే అవకాశాన్ని అంటుతుంటే సామాన్య ప్రజానీకానికి ఒక్క పూట సరైన భోజనం చేయలేని పరిస్థితిలో ఉన్నారని తక్షణమే కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని లేనియెడల భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగుతాయని ఆయన అన్నారు. నీట్ పరీక్ష పేపర్‌ను అమ్ముకొని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని భవిష్యత్ తరానికి అందించాల్సిన జ్ఞానాన్ని హరించి చదువుకునే జ్ఞానవంతులను పక్కనపెట్టి డబ్బు రూపేనా చదువుకునే వారిని ప్రోత్సహిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ నాయకులు కనుకుల దేవపాల మైదం యాకయ్య, సాంబయ్య, సింగం వెంకటలక్ష్మి, నీరటి రజిత, చెలకలపల్లి శ్రీనివాస్, దెబ్బట వీరయ్య, వీరస్వామి, సరోజన, దూలం రజిత, పద్మ, స్వరూప, యాదలక్ష్మి, గణేష్, రాజేష్, ప్రవీణ్, పూర్ణ, శ్రావణ్, శ్రీలక్ష్మి, సూర శైలజ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు విత్తనశుద్ధి చేసి విత్తితే మేలైన పంటలు

*దుగ్గొండి, జూన్ 26, ప్రభాతవార్త*

రైతులు విత్తనశుద్ధి చేసి విత్తితే మేలైన పంటలు వస్తాయని జిల్లా వ్యవసాయాధికారి ఉషా అన్నారు. మండలంలోని అడవిరంగాపురం, గిర్నిబావి, గ్రామాల్లో బుదవారం పంటల నమోదును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి, పత్తి, మొక్కజొన్న పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. వరి నారుమడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వరిసాగు చేస్తే రైతులు పచ్చిరొట్టె పైరుగా పెసర, జీలుగ తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. పూత దశలో ఎస్ఎస్‌పి వేసుకొని నెలలో కలియదున్నాలన్నారు. రైతులు విత్తనాలు విత్తేముందు మంచి విత్తనాలను ఎంపిక చేసుకోవాలన్నారు. రైతులకు కొన్ని పంటలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సారంగం, మధు, రైతులు పాల్గొన్నారు.

జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# ఏబీవీపీ ఆధ్వర్యంలో జిల్లాలో పాఠశాలల బంద్ విజయవంతం

*జనగామ టౌన్, జూన్ 26 ప్రభాతవార్త :*



ఏబీవీపీ రాష్ట్రశాఖ పిలుపుమేరకు బుధవారం పాఠశాలల బంద్ విజయవంతం చేయడం జరిగిందని ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలన్నీ ముందురోజే విద్యార్థులకు నోటీసులు పంపించి బంద్‌ను తెలిపారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించి స్కావెంజర్స్‌ని, ఎంఈఓలను నియమించాలన్నారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలన్నారు. అలాగే ప్రైవేటు పాఠశాలల ఆగడాలను అరికట్టాలని, వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమలుచేయాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నటువంటి ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలపై కఠినచర్యలు తీసుకోవాలని అన్నారు. వెంటనే ఈ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని లేనియెడల రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్తిక్, నితీష్, వంశీ, హర్షవర్దన్, అరుణ్, వీరేందర్, మహేందర్, సందీప్, అరవింద్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న ఇద్దరి అరెస్టు

*జనగామ టౌన్, జూన్ 26 ప్రభాతవార్త :*



గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టుచేసినట్లు సీఐ ఎల్.రఘుపతిరెడ్డి తెలిపారు. సీఐ రఘుపతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం సాయంత్రం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జనగామ పట్టణంలో జనగామ పోలీసులు సాయంత్రం పెట్రోలింగ్ చేస్తుండగా యశ్వంతాపూర్ గ్రామ సమీపంలోని శ్రీరేణుకా ఎల్లమ్మ టెంపుల్‌వద్ద ఇద్దరు వ్యక్తులు స్ప్లెండర్ బైక్‌పై అనుమానాస్పదంగా ఉండగా వారిని పోలీసులు పట్టుకుని విచారించగా వారివద్ద గంజాయి ఉన్నదని చెప్పినట్లు తెలిపారు.దీంతో ఇద్దరు పంచులను పిలిపించి వారిని విచారించగా వారిలో ఒకరు జనగామ జిల్లాకేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన గంటబాబు కాగా మరొకరు మైనర్ అని తెలిపారు. కాగా వారివద్ద నుంచి 700గ్రాముల గంజాయిని సీజ్‌చేయడం జరిగిందని, దాని విలువ రూ.15వేలు ఉంటుందన్నారు. వారిని జనగామ పీఎస్‌కు తరలించి కేసునమోదు చేసినట్లు తెలిపారు.

# జ్యోతిష్యభీష్మ అవార్డు గ్రహీతకు సన్మానం

*పాలకుర్తి, జూన్ 26 ప్రభాతవార్త :*



దేవరుప్పుల శ్రీచండీ పరమేశ్వరి పీఠాధిపతి డాక్టర్ అవసరాల ప్రసాద్‌శర్మ సిద్ధాంతి కి న్యూఢిల్లీలో జరిగిన ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రాలజీ కాన్వకేషన్ జ్యోతిష్యంలో కొన్ని సంవత్సరాలుగా చేసిన కృషికి ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సెలెన్స్ అవార్డుతోపాటు జ్యోతిష్యభీష్మ బిరుదు పొందిన సందర్భంగా మండలకేంద్రంలోని శ్రీ చండీ పరమేశ్వరి పీఠం కంద్రం ఆఫీసులో పాలకుర్తికి చెందిన భక్తజన బంధువులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో తాళ్లపల్లి రత్నాకర్, రమేష్, చిలుకమారి సోమేశ్వర్, వరప్రసాద్, భాస్కర్, మూర్తి, కూరగాయల కుమార్, బేకరి కుమార్, ముతోజు రాజు, పొన్నాల శోభన్ పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, జూన్ 26, (ప్రభాతవార్త)

నర్సంపేట పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలల పాఠ్యపుస్తకాలు నోట్‌బుక్స్ స్కూల్ డ్రస్సు అమ్ముతూ నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, పీడీఎస్‌యు డివిజన్ సహాయ కార్యదర్శి కొమ్ముక రవి, యూఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కన్వీనర్ సమ్మెట వర్షన్, ఎంఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు సిద్దు అన్నారు. బుధవారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎంఇవోకి వినతిపత్రం అందించారు. జిల్లా విద్యాశాఖ అధికారులు స్కూళ్లలో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫార్మ్స్ అమ్మకూడదని ఉత్తర్వులు జారీచేసిన ప్రైవేటు యజమాన్యాలు పట్టించుకోకుండా విచ్చలవిడిగా




అమ్ముతున్నారన్నారు. అనుమతి లేకుండా నిర్వహిస్తున్న కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలను సీజ్ చేయాలని, నర్సంపేట పట్టణ కేంద్రంలో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తు, అనుమతి లేకుండా నిర్వహిస్తున్న చర్యలు తీసుకోకుండా విద్యాశాఖాధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. పాఠశాలలో నర్సరీ నుండి పేలకు పేలు ఫీజులు పెంచుతూ తల్లిదండ్రులను ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. విద్యా అంగట్లో వ్యాపారంగా చేస్తున్నారని ధ్వజమెత్తారు. అడ్మిషన్ ఫీజ్, పుస్తకాలు, యూనిఫామ్ పేర మరో రకంగా దోపిడికి పాల్పడుతున్నారని అన్నారు. పాఠశాలలకు హాస్టల్స్ అనుమతి లేకుండా నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రాకేష్, మధు, అనిల్, నరేష్, గోపి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలి

నర్సంపేట, జూన్ 26, (ప్రభాతవార్త)



పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. గురువారం నర్సంపేట వరంగల్ రోడ్డు అమరవీరుల స్థూపం వద్ద పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు కూరగాయల ధరలు తగ్గించాలని సిపిఐ నర్సంపేట మండల సమితి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఉన్న పేద ప్రజల సమస్యలు పరిష్కరించకుండా రోజు రోజుకు పెరుగుతున్న ధరలను నియంత్రించడంలో బిజెపి వైఫల్యం చెందిందని గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల ట్రాన్స్‌పోర్టు చార్జీలు పెరిగి నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని కూరగాయలు టమాట వంద రూపాయలు, పచ్చిమిర్చి వంద రూపాయలు, కందిపప్పు 200, ఉల్లిగడ్డ 100 రూపాయలు ఇలా విపరీతంగా ధరలు పెరగడం వల్ల పేద ప్రజలు కూరలు కూడా వండుకోలేని పరిస్థితుల్లోకి వెళ్లారని ఇప్పటికైనా ప్రభుత్వం దరలను అదుపు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నర్సంపేట మండల కార్యదర్శి గడ్డం యాకయ్య, సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు పాలక కవిత, యాకుబ్, ఇల్లందుల సాంబయ్య, గడ్డం నాగరాజు, పిట్టల సతీష్, వడ్లకొండ స్వామి, మమత, శైలజ, మంజుల, సోములు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాల భారిన పడకూడదు

నర్సంపేట, జూన్ 26, (ప్రభాతవార్త)

యువత మాదకద్రవ్యాల భారిన పడి తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకోవద్దని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లం నవీన్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్య వినియోగం, అక్రమ రవణా దినోత్సవం జాతీయ సేవా పథకం, ఐక్యూఏసీ మహిళా సాధికారత సెల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో, యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగం గుర్తించి తెలిపారు. దాని వళ్ల వచ్చే నష్టాల గురించి వివరించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్ధారించుకొని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

నర్సంపేట, జూన్ 26, (ప్రభాతవార్త)




గ్రామ పంచాయతీ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి అడ్డూరి రాజు అన్నారు. బుధవారం తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టియు అనుబంధం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నర్సంపేట ఆర్డీవో క్రిష్ణవేణికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న వేలాది మల్టీపర్పస్ వర్కర్స్ అతి తక్కువ వేతనాలు నెలకు 9,500రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో పోటీ పడలేకపోతున్న వారికి చెల్లించే అతి తక్కువ జీతాలను కూడా నెలల తరబడి ఇవ్వడం లేదున్నారు. దాంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారని, కొన్ని చిన్న గ్రామ పంచాయతీలలో యేడాది కాలంగా జీతాలు ఇవ్వని పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో గ్రామాలను ఎలా పరిశుభ్రంగా ఉంచుతారో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక జవహర్ లాల, పెంతపురి రాజు, మదనా చారీ, బ్రహ్మచారీ తదితరులు పాల్గొన్నారు.

## మత్తువ్యసనాలకు దూరంగా ఉండాలి

చెన్నారావుపేట, జూన్ 26, (ప్రభాతవార్త)



ఆరోగ్యాన్ని పాడు చేసి ఆర్థికంగా దివాలా తీసేందుకు కారణమైన మత్తు వ్యసనాలకు దూరంగా ఉండాలని వైద్యాధికారిని సరోజ అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు నినాదాలు ఇచారు. అనంతరం వైద్యాధికారిని మాట్లాడుతూ యువతీ యువకులు వ్యసనాలకు బానిసలు కావద్దన్నారు. ఉజ్వలమైన భవిష్యత్‌ను కాపాడుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. వ్యసనాలకు బానిసలై ఇప్పటికే ఎన్నో కుటుంబాలు విచ్ఛిన్నమయ్యాయన్నారు. దీనిపై ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి బోనాలకు హాజరైన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, జూన్ 26, (ప్రభాతవార్త)



నర్సంపేట పట్టణంలోని ముదిరాజ్‌ల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి బోనాల వేడుకకు బుధవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల నూతన హెచ్ఎంకు సన్మానం

చెన్నారావుపేట, జూన్ 26, (ప్రభాతవార్త)



మండలంలోని కోనాపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల నూతన హెచ్ఎంను బుధవారం ఘనంగా సన్మానించారు. స్థానిక ప్రాథమిక పాఠశాలకు నూతన హెచ్ఎంగా శ్రీనివాస్ విధుల్లో చేరి బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు పాఠశాల ఎస్ఎంస్ కమిటీ చైర్మన్ ఎర్ర మమత ఆధ్వర్యంలో హెచ్ఎంకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనఊరు మనబడిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో నాణ్యమైన విద్య మెరుగైన వసతులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇందుకు గ్రామస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకే పంపించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అంజనేయులు, రాజేందర్, సుభాష్, అజాం, పంచాయతీ కార్యదర్శి రాజు, స్థానికులు, ఎర్ర నారాయణరెడ్డి, ఎర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన క్రియాశీలక కార్యకర్త కొమ్ము రంజిత్ కుటుంబానికి ఆర్థిక సహాయం

నెక్కొండ, జూన్ 26, (ప్రభాతవార్త)

రోడ్డు ప్రమాదంలో మరణించిన జనసేన క్రియాశీలక కార్యకర్త కొమ్ము రంజిత్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. రంజిత్ తల్లి కొమ్ము మంమగ్మ గుండె సమస్యతో బాధపడుతూ ఇటీవల సర్జరి అవడంతో వారిని పరామర్శించి 10వేల ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యాన్ని నర్సంపేట నియోజకవర్గ నాయకులు మేరుగు శివకోటియాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల నాయకులు ఊడుగుల క్రాంతికుమార్, మద్ది రాజు, శ్రీశైలం, రంజిత్, జనసే నాయకులు వంగ మధు, ఒర్సు రాజేందర్, షేక్ హుస్సేన్, గాండ్ల అరుణ్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# నగరంపల్లిలో కుటుంబం పై దాడికి యత్నం

**-డయల్ 100 కు ఫోన్ చేసిన బాధితుడు**

**-రాత్రి పోలీస్ స్టేషన్ కు తరలింపు**

*గణపురం, జూన్ 26, ప్రభాతవార్త*

మండలంలోని నగరంపల్లి గ్రామానికి చెందిన ఒక కుటుంబంపై కొంతమంది వ్యక్తులు దాడికి యత్నించిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. అదే గ్రామానికి చెందిన వ్యక్తులు మంగళవారం రాత్రి మద్యం సేవించి గ్రామానికి చెందిన జెల్లా రవి ఇంటిపై దాడికి యత్నించారు. బాధితుడు రవి తెలిపిన వివరాల మేరకు మండలంలోని నగరంపల్లిలో మంగళవారం మోరంచ వాగు నుండి వేసిన పైపులైన్‌కు సంబంధించి ఇరు వర్గాల మధ్య పంచాయతీ జరిగింది. ఈ పంచాయతీ లో సదరు దాడికి ప్రయత్నం చేసిన వ్యక్తులది తప్పుకాగా జెల్ల రవి అదే విషయాన్ని వారితో చెప్పడంతో పంచాయతీ జరుగుతున్న క్రమంలోనే రవి పై దాడికి ప్రయత్నం చేశారు. ఆ సమయంలో అక్కడున్న వారు అడ్డుకొనిత సర్ది చెప్పి పంపించారు. పంచాయతీ అనంతరం మంగళవారం రాత్రి ప్రెస్ స్టిక్కర్ తో ఉన్న



వాహనంలో ఐదుగురు వ్యక్తులు జెల్లా రవి ఇంటికి వెళ్లి దాడి చేసేందుకు సిద్ధమయ్యారు. ఇంటిముందే మద్యం సేవిస్తూ రవి కోసం బాత్రూంలో ఇంటి పరిసరాల్లో వెతికారు దీంతో భయభ్రాంతులకు గురైన కుటుంబ సభ్యులు వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో గణపురం పోలీసులు జెల్లా రవిన రాత్రి పోలీస్ స్టేషన్ కు తరలించారు. నగరంపల్లికి పోలీసు వాహనం వచ్చి వెళ్లిన అనంతరం అర్ధరాత్రి మరోసారి రవి ఇంటికి వెళ్లి నాన వీరంగం సృష్టించి కుటుంబ సభ్యులను దుర్భాషలాడారు. జరిగిన సంఘటనపై బాధితుడు రవి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా సదరు దాడికి ప్రయత్నం చేసిన వ్యక్తులు వాడుతున్న వాహనానికి ముందు ప్రెస్ స్టిక్కర్ తో పాటు పోలీస్ సైరన్ అద్దాలకు నల్లని స్టిక్కర్లు ఉపయోగిస్తున్నట్లు తెలిసింది. మేము అధికార పార్టీకి చెందిన వారమని మమ్మల్ని ఏమీ చేయలేరని దాడికి ప్రయత్నించిన వ్యక్తులు బాహటంగానే చెబుతున్నారు.

**-సంఘటనపై స్పందించిన ఎమ్మెల్యే...**

నగరంపల్లిలో జరిగిన సంఘటనపై భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక నాయకుల నుండి సమాచారం తెలుసుకొని సదరు వ్యక్తులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం గతంలోనూ ఎమ్మెల్యే వారిని మందలించినటుల తెలిసింది. మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా వారిపై బహిష్కరణ వేటు వేయనున్నట్లు వినికిడి. అదేవిధంగా దాడికి యత్నం చేసిన వ్యక్తులకు అనుకూలంగా కేసు రాజీ పడాలని బాధితుడు రవిని ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తుంది.

జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## ఆట, పాటలతో విద్యాభోధన అలవర్చుకోవాలి

**-అంగన్వాడీ టీచర్ల శిక్షణ కార్యక్రమంలో సిడిపిఓ రాధిక**

*మల్హర్‌రావు, జూన్ 26, ప్రభాతవార్త*



మండలంలోని కొయ్యూరు కమ్యూనిటీ హాల్ లో మూడు రోజులపాటు నిర్వహించిన అంగన్వాడీ టీచర్ల శిక్షణ ముగింపు కార్యక్రమంలో సిడిపిఓ ఆర్.రాధిక మాట్లాడుతూ...అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్న పిల్లలు అప్పుడే ఎదుగుతున్న మేధస్సు కు తగ్గ విధంగా ఆటపాటలతో, కథల రూపంలో మరియు బొమ్మల రూపకంలో సృజనాత్మకంగా పాఠాలు నిర్వహించాలని తరగతి గదులను వివిధ చిత్రాలతో బొమ్మలతో అలంకరించాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు వి. సరస్వతి, ఎం. నాగరాణి, జే. వీణ, ఎన్ భాగ్యలక్ష్మి మరియు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## సొసైటీ కొనుగోలు కేంద్రాలలో పారదర్శకంగా ధాన్యం కొనుగోలు

**-రైతులకు పూర్తయిన పూర్తి చెల్లింపులు**

**-పాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య**

*మల్హర్‌రావు, జూన్ 26, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సొసైటీ చైర్మన్ ఇప్ప మొండయ్య మాట్లాడుతూ మండలంలో సొసైటి ద్వారా నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రైవేటు వ్యక్తులకు తావు లేకుండా పూర్తిస్థాయిలో సొసైటి సిబ్బంది తో నిర్వహించడం జరిగిందని, రైతులకు ఎలాంటి దాపరికలు లేకుండా పూర్తి పారదర్శకంగా ధాన్యం కొనుగోలు నిర్వహించి, పూర్తి స్థాయిలో రైతులకు కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా మండలంలో కొన్ని గ్రామాలలో డీసీఎంఎస్ కల్లాలు నిర్వహించడం జరిగిందని అందులో జరిగిన అవకతవకలకు పూర్తి బాధ్యత డీసీఎంఎస్ కల్లాల నిర్వాహకుల దేనని అలాంటి అవతవకలకు ప్రభుత్వ సొసైటీకి ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. డీసీఎంఎస్ కలాల్లో జరిగిన ధాన్యం కోత అంశంపై ఉన్నత అధికారులతో చర్చించి రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని ఇప్ప మొండయ్య అన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు మల్కా సూర్యప్రకాష్‌రావు, ఒన్న తిరుపతిరావు పాల్గొన్నారు.

## రేగొండ 108 పైలెట్స్ ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక

*రేగొండ, జూన్ 26, ప్రభాతవార్త*



108 ఎమర్జెన్సీ సర్వీస్‌లో అత్యుత్తమ అత్యవసర సేవలు అందించినటువంటి బెస్ట్ కేంపియల్ పారామీటర్స్ లో భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలో పనిచేస్తున్నటువంటి పైలెట్స్ రాజేందర్, రవి లు ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికయ్యారు.తెలంగాణలోనే ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వీరికి ప్రశంస పత్రాలను అధికారులు అందజేశారు. తోటి ఉద్యోగులు వీరిద్దరిని అభినందించారు.

## సీపీఐ ఆద్వర్యంలో ప్రవేటీకరణకు వ్యతిరేకంగా ధర్నా

*భూపాలపల్లి, జూన్26, ప్రభాతవార్త*




కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనుల వేలం వేయడాన్ని విరమించుకోవాలని సీపీఐ జిల్లా కమిటీ ఆద్వర్యంలో బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బొగ్గు గనుల ప్రవేటీకరణ, బ్లాకుల వేలం నిలిపి వేయాలని కోరుతూ సీపీఐ, ఏఐటియుసి ఆద్వర్యంలో చేపట్టిన ధర్నాకు పెద్ద ఎత్తున కార్యకర్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్, ప్రవీణ్ మాట్లాడుతూ మూడవ సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం 60 బొగ్గు బ్లాకులను ప్రవేటీకరణ చేసి ప్రవేట్ సంస్థలకు అప్పగించటం కోసం కుట్ర చేసి వేలం పాట నిర్వహించిందన్నారు. గనుల ప్రవేటీకరణ మూలంగా అనేక మంది ఉద్యోగాలు కోల్పోవటం జరుగుతుందని, ఉత్తర తెలంగాణలోని ఏకైక భారీ పరిశ్రమ అయిన సింగరేణికి తెలంగాణలోని బ్లాకులను కేటాయించాలన్నారు. క్యాతరాజు సతీష్, సుధాకర్‌రెడ్డి, మాతంగి రాంచందర్, జోసఫ్, ఎండి ఆసీఫ్‌పాష, రవికుమార్, చంద్రమౌళి, దోర్నాల తిరుపతి, ఎం రమేష్, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల అనర్ధాలపై అవగాహన ర్యాలీ

*రేగొండ, జూన్ 26, ప్రభాతవార్త*



మాదక ద్రవ్యాల వినియోగం వలన జరిగే అనర్ధా లపై మండలంలోని జగ్గయ్య పేట పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహిం చారు. మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పాఠశాల నుండి గ్రామంలోని వివిధ కూడలిలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి నివాదాలు చేస్తూ ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఒంటేరు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు తంగళ్ళపల్లి కుమారస్వామి, రాజేందర్, చక్రధర్ రావు, మహేందర్, శ్రీధర్, కల్పన కుమారి, కోటిలింగం, శ్రీనివాస్, మాధవి, రమాదేవి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని వనభోజనాలకు

*రేగొండ, జూన్ 26, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన గౌడ కులస్తులు వర్షాలు కురవాలని వనభోజనాలకు వెళ్లారు. బుధవారం మండల కేంద్రంలోని గౌడ కులస్తులంతా ఉదయం తలంపు స్నానాలు చేసి పిల్లాపాపలతో బంధుమిత్రులతో కలిసి ఊరు బయట ఉన్న వనాలకు వెళ్లారు. అక్కడ వనాలను పూజించి పసుపు కుంకుమలతో ముక్కులు చెల్లించారు. అనంతరం కళ్ళు పాకములు వనదేవతలకు ఆరగించి కోళ్లు మేకలు బలి ఇచ్చి విందు భోజనాలు ఆరాగించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలతో పిల్లాపాపలతో చల్లగా చూడాలని వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు.

## 'వార్త' కథనానికి స్పందన

**-గుంతలను పూడ్చివేపించిన పోలీసులు**

**-ఎస్సై అభినవ్ కు కృతజ్ఞతలు తెలిపిన వాహనదారులు**

*కాటారం, జూన్ 26, ప్రభాతవార్త*



ఇటీవల కురిసిన వర్షాల కు మండలంలోని బొప్పారం రోడ్డు సైడ్ డ్యామేజ్ కాగా వార్త కథనం వెలువ డింది. దీనితో కాటారం ఎస్సై మ్యాక అభినవ్ సిబ్బందితో కలిసి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉండటంతో మట్టితో గుంతలు నింపి మరమ్మత్తు చర్యలు చేపట్టారు. ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టిన ఎస్సై అభినవ్ కి వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలు సంఘ విద్రోహశక్తులుగా మారొద్దు

మరిపెడ,జూన్26,ప్రభాతవార్త

ప్రజలు సంఘవిద్రోహ శక్తులుగా మారొద్దని సీతారాంపురం ప్రాథమిక పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు సునిల్ అన్నారు. బుధవారం మున్సిపాలిటి కేంద్రంలోని జిల్లాపరిషత్ సెకండరి పాఠశాల సీతారాంపురం పాఠశాలలో అంతర్జాతీయ మాదకద్రవ్య నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులతో ప్లకార్డులు ప్రదర్శిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న మహమ్మారి మద్యపానం, దూమపానం అన్నారు. మాదకద్రవ్యాల వాడకం వలన ఎన్నో చిన్న మధ్యతరగతికి చెందిన కుటుంబాలు అర్థంతరంగా రోడ్డున పడుతున్నాయన్నారు. మత్తు మైకంలో ఏం చేస్తారో వారికే తెలియక



సంఘవిద్రోహశక్తులుగా మారుతారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థిని విద్యార్థులు మత్తుకు దూరంగా ఉడాలన్నారు. క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. ఈ అవగాహన ర్యాలీలో ఉపాధ్యాయులు సిహెచ్ ప్రభాకర్‌రావు, మంగు, హరి, ఇందిరా, లాల్‌చందు, పిటిలు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## నకిలీ విత్తనాలను అరికట్టాలి

కురవి,జూన్26,ప్రభాతవార్త




ఖరీఫ్ సీజన్‌లో రైతులు నకిలీ విత్తనాలతో మోసపోకుండా తక్షణమే జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రాజు డిమాండ్ చేశారు. బుధవారం ఎస్.కె మల్సూర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి యేటా నకిలీ విత్తనాలతో రైతులు పెద్దఎత్తున నష్టపోతున్నారన్నారు. సీజన్ ప్రారంభంలోనే అధికారులు స్పందించి నకిలీ విత్తనాలను అరికట్టాలన్నారు. అదేవిధంగా మండలంలో జీరో కరెంట్‌బిల్లు, గ్యాస్ సబ్సిడిలు అమలు కావడంలేదని తక్షణమే అధికారులు స్పందించి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. జూలై 4,5,6 తేదీల్లో కేసముద్రంలో జిల్లాస్థాయి తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మలేడి కోటయ్య, జంగం ఉప్పలయ్య, కట్ల కృష్ణయ్య, తగరం తిరుపతి, కృష్ణ, మోహన్‌రావు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ శక్తుల కబందహస్తాల నుండి వ్యవసాయాన్ని రక్షించుకుందాం

### -ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.బిక్షపతి

బయ్యారం,జూన్26,ప్రభాతవార్త




కేంద్రంలో బిజెపి పార్టీ మూడవసారి అధికారంలోకి రావడంతో ప్రధాని మోడి వ్యవసాయరంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పగించడానికి ఉవ్విళూరుతున్నారిన దేశ భవిష్యత్తు కోసం, రైతుకూలీల భద్రత కోసం కార్పోరేట్ శక్తుల బారి నుండి వ్యవసాయ రంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అఖిలభారత రైతుకూలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి అన్నారు. బుధవారం జిల్లా జనరల్ కౌన్సిల్‌సు అమరుడు దేశెట్టి రామచంద్రయ్య హాలులో ప్రారంభించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ నరేంద్రమోడి తీసుకొచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా దేశ రైతాంగం ఢిల్లీ సరిహద్దులను దిగ్బందనం చేసి విరోచిత పోరాటం నిర్వహించి వాటిని వెనక్కు కొట్టారన్నారు. వ్యవసాయ రంగం కార్పోరేట్ శక్తుల చేతుల్లోకి పోతే 140కోట్ల మంది ప్రజల ఆహారభద్రత ప్రమాదంలో పడుతుందన్నారు. జనరల్ కౌన్సిల్ ప్రారంభానికి ముందు ఏఐకెఎంఎస్ జెండాను సంఘం సీనియర్ నాయకులు కల్లా వెంకటరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం రైతు రుణమాఫి తక్షణమే అమలు చేసి కొత్త పంట రుణాలను బ్యాంకుల ద్వారా ఇప్పించాలని కోరుతూ బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. తాజ్‌పాషా, నాగేశ్వర్‌రావు, లింగన్న, గౌని ఐలయ్య, మోకాళ్ళ మురళీకృష్ణ, ఊకె పద్మ, బుర్కా వెంకటయ్య, గుజ్జు దేవేందర్, యాదగిరి, యుగేందర్, నర్సింహ, కొట్టం అంజయ్య, వెంకన్న, అచ్చన్న, నర్సయ్య, మల్లయ్య, రంగారావు, లింగన్న, శ్రీధర్, నాగేశ్వర్‌రావు, శ్రీశైలం, రాకేష్, మధు, నాగరాజు, హరీష్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం

కురవి,జూన్26,ప్రభాతవార్త

మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. గత సంవత్సరం వీరన్న-స్వాతి దంపతులు తమ సొంత ఖర్చులతో బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రథమ వార్షికోత్సవంలో మహిళలు పెద్దసంఖ్యలో బిందెలలో నీళ్లు తీసుకొచ్చి గ్రామదేవత బొడ్రాయికి జలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వేద పండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు నారాయణ రాజేంద్రకుమార్, ఎర్ర నాగేశ్వర్‌రావు, బెడద వీరభద్రం, బాలగాని శ్రీనివాస్‌గౌడ్, వీరన్న, మహేందర్‌రెడ్డి, ఆనందం, నాగరాజు, గ్రామస్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## ఎల్‌హెచ్‌పిఎస్ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూన్26,ప్రభాతవార్త



హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో జూలై 1వ తేదిన జరిగే ఎల్‌హెచ్‌పిఎస్ 27వ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ అధ్యక్షుడు బొడ రవికుమార్‌నాయక్ అన్నారు. బుధవారం సభ విజయవంతానికి మున్సిపాలిటి పరిధిలోని భవానినగర్ తండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభకు దేశంలోని 18రాష్ట్రాల గిరిజన ప్రతినిధులు హాజరవుతున్నారని ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు హాజరవుతారని తెలిపారు. ఈ సభలో బంజారుల భాషను అధికారికంగా గుర్తించేందుకు తీర్మాణం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్య దానునాయక్, కాంతి, రుక్మిణి, బోడ మంగిలాల్, మంగి, పద్మ, రామకోటి, శివ, నటరాజ్, చారినాయక్, బాలు, లాలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

### -కలెక్టరేట్ ఎదుట ధర్నా

### -సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు

మహబూబాబాద్,జూన్26,ప్రభాతవార్త




మున్సిపల్ కార్మికులకు నూతన పిఆర్‌సిలో కనీస వేతనం రూ.26వేలుగా నిర్ణయించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొమ్ము దేవేందర్, కాంపెల్లి శ్రీనివాస్‌లతో కలసి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్పోరేషన్లు, మున్సిపాలిటిలలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్‌పే తదితర పద్ధతుల్లో ఉద్యోగులు, కార్మికులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. జీవోఆర్టి నెం.60, 63లలో నిర్ణయించిన విధంగా కేటగిరిల వారి వేతనాలను అమలు చేయాలన్నారు. కార్మికుల సేవలను థర్డ్‌పార్టీకి అప్పజెప్పాలనే నిర్ణయాలను ఉపసంహరించుకోవాలి. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ కుమ్మరికుంట్ల నాగన్న, జిల్లా నాయకులు తోట శ్రీనివాస్, నాయకులు కాగితం శ్రీనివాస్, పార్వంది కృష్ణ, విజయ్, వెంకన్న, వెంగళరావు, పద్మ, లక్ష్మి, అచ్చమ్మ, రామస్వామి, మురళి, వెంకట్రామనర్సయ్య, శంకర్, యాకయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లిలో ఆధార్ సెంటర్ కరువు

### -ఇబ్బంది పడుతున్న మండల ప్రజలు

### -అధికారులు చొరవ చూపకపోవడంపై ఆంతర్యం ఏమిటి

నల్లబెల్లి, జూన్ 26, ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా గత 12 సంవత్సరాల క్రితం ఆధార్ నమోదు ప్రక్రియ ప్రారంభించి పుట్టిన బిడ్డ మొదలు వృద్దుల వరకు తప్పనిసరిగా ఆధార్ నమోదు చేసుకోవాలని ఆదేశాలు, సూచనలు జారీ చేయడంతో దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 89.67 శాతం ప్రజలు నమోదు చేసుకున్నారు. ఇదే క్రమంలో చిరునామాలో తప్పిదాలు, పేర్లలో తప్పిదాలు, ఉన్నట్లయితే సరిచేసుకునే అవకాశాన్ని సైతం ఆధార్ సెంటర్ల ద్వారా కల్పించింది. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఆధార్ నమోదు సెంటర్లు ఉన్నప్పటికి నల్లబెల్లి మండల కేంద్రంలో ఆధార్ నమోదు సెంటర్ లేకపోవడం పట్ల మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురువుతున్నారు. గతంలో ఆధార్ నమోదు సెంటర్ మండల కేంద్రంలో ఉన్నప్పటికి ప్రస్తుతం ఆధార్ నమోదు నమోదు సెంటర్ లేకపోవడంతో చిరునామాతో పాటు పేర్ల, సవరణ, కొత్త ఆధార్ నమోదు చేసుకునే వ్యక్తులకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్నప్పటికి అధికారులు చొరవ చూపకపోవడం పట్ల ఆంతర్యం ఏమిటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ సమస్యపై గత నాలుగు పర్యాయాలు ఆయా సంఘాల నాయకులు, ప్రజావాణి ద్వారా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికి ఫలితం లేకపోవడం బాదాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి చిన్న ఆధార్ సమస్య ఉన్నా పక్క మండలాలకు, పట్టణాలకు వెళ్లి రోజుల తరబడి తిరిగి నమోదు చేయించుకోవాల్సిన దుస్థితి ఉందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తక్షణమే మండల కేంద్రంలో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేసి మండల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని పలు సంఘాల నేతలు, మండల ప్రజలు కోరుతున్నారు.



# అంటు వ్యాధులు ప్రబలే కాలం జాగ్రత్తలు పాటించాలి

**-జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

అంటువ్యాధులు ప్రబలే కాలం తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబల కుండా చేపట్టాల్సి న నియంత్రణ చర్యలపై పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఐసిడిఎస్, బిసి, ఎస్సీ, గిరిజన సంక్షేమ, విద్యా, డిఆర్డీఏ, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఈ కాలంలో దోమలు వ్యాప్తి వల్ల డెంగీ, మలేరియా వంటి వ్యాధులు సోకే అవకాశముందని అన్నారు. గత సంవత్సరం 18 డెంగీ, 14 మలేరియా కేసులు నమోదయ్యాయని, ఈ సంవత్సరం ఇప్పటివరకు 4 మలేరియా కేసులు నమోదయినట్లు తెలిపారు. జ్వరాలు ప్రబలే ప్రాంతాల్లో అత్యవసర వైద్యసేవలతో పాటు వైద్య క్యాంపులు నిర్వహించి జ్వరాలు నియంత్రణకు చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. పంచాయతీ, మున్సిపల్ పరిధిలో క్రమం తప్పక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా పంచాయతీ,



మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలో మురుగునీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి యాంటీ లార్వా స్ప్రే చేయడంతో పాటు ఆయిల్ బాల్స్, గంబూసియా చేపలు వేయాలని పేర్కొన్నారు. మంచినీటి కలుషితం వల్ల డయేరియా ప్రబలే అవకాశం ఉందని, మంచినీటి పైపులు లీకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ సిబ్బంది మలేరియా, డెంగి వంటి వ్యాధులు ప్రబలకుండా చేపట్టాల్సిన రక్షణ చర్యలపై అవగాహన కేంద్రాలు, అన్ని పాఠశాలలో మురుగునీటి నిలువ లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి ఇంటి పరిసరాల్లో మురుగునీటి నిల్లలు లేకుండా పరిశుభ్రం చేసేందుకు గ్రామ, మున్సిపల్ స్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. పూలకుండీలు, టైర్లు, ఖాళీ డబ్బాలు, సీసాలు, కొబ్బరిబొండాలు, నీటి తొట్లు తదితర వాటిలో నీటి నిల్వలు వల్ల దోమలు వ్యాప్తి జరుగుతుందని ప్రతి కుటుంబం పక్కాగా డ్రై డే పాటించే విధముగా అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. బిసి, ఎస్సీ, గిరిజన మైనార్టీ తదితర శాఖల అధికారులు హాస్టల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలే చేపట్టాలన్నారు. మురుగునీటి నిల్లలు లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని, విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. పంచాయతీ అధికారులను ఆదేశించారు. పంచాయతీ మున్సిపల్ పరిధిలో మాంసాహారాలు విక్రయించే వ్యాపారులకు పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు చేపట్టాలని మున్సిపాల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. నిల్వ ఉన్నటువంటి మాంసా హారాలు విక్రయించకుండా తగు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి నెలా క్రమం తప్పక 1, 11, 21 తేదీల్లో మంచినీటి ట్యాంకు లను పరిశుభ్రం చేయాలని ఆయన ఆదేశించారు. గ్రామాలలో అంటు వ్యాధులు ప్రబలకుండా పరిసరాలు పరిశుభ్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై టామ్ టామ్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన ఆదే శించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, జడ్పీ సీఈవో విజయ లక్ష్మీ, డిపిఓ నారాయణ రావు, మహిళా శిశు సంక్షేమ అధికారి నాగేశ్వ రరావు, బీసీ సంక్షేమ అధికారి శైలజ, డిఆర్డిఓ, నరేష్ తది తరులు పాల్గొన్నారు.




## ఏబీవీపి ఆధ్వర్యంలో పాఠశాలల బంద్

*తొర్రూరు,జూన్ 26,(ప్రభాతవార్త)*



రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని, ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని బుధవారం ఏబీవిపి రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్కు పిలుపునివ్వడంతో తొర్రూరు పట్టణంలో ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలను బంద్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగధారి సిద్దు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు విద్యారంగంపై సవతి తల్లి ప్రేమ చూపెడుతూ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాలలు ప్రారంభం అయి పదిహేను రోజులు పూర్తయిన ఇంత వరకూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించక పోవడం సిగ్గ చేటని,ప్రభుత్వ పాఠశాలల్లో కనీస,మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని తెలిపారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తూ విద్యా వ్యాపారాలకు పాల్పడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది అని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ విద్యాసంస్థలకు తొత్తులుగా మారి పరోక్షంగా వారికి సహకరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సైకర్యాలు కల్పించకుండా,ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ పేదలకు ఉచిత విద్య అందకుండా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని,ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల్లో బుక్స్, స్టేషనరీ, యూనిఫాం,షూస్ పేర్లతో చేస్తున్న వ్యాపారాన్ని అరికట్టాలి అని,ప్రభుత్వ పాఠశాలల్లో కనీస,మౌలిక సదుపాయాలు కల్పించాలని,మెగా డీఎస్సీ ద్వారా 25 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయలని,విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేదల కోసం 25 సీట్లు కేటాయించాలని, ఖాళీగా ఉన్న డీఈవో,ఎంఈవో పోస్టు భర్తీ చేయాలని,ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్, స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మనోజ్,సాయి,రిత్విక్,రవి,సంతోష్,సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

*చిన్నగూడూరు,జూన్26,(ప్రభాతవార్త)*



మండలకేంద్రానికి చెందిన ఎర్రంశెట్టి రవి(45)గత సంవత్సరం నుండి కిడ్నీ సంబందిత వ్యాధితో బాధపడుతూ బుధవారం మరణించాడు. అతనికి బార్య, కూతురు ఉంది. కూతురే కొడుకుగా తండ్రికి తలకొరివి పెట్టింది. దీన్ని చూసిన గ్రామస్తులు, బంధువులు దుఃఖసాగరంలో మునిగారు. చిన్నవయసులోనే తండ్రిని కోల్పోయిన కూతురు అశ్విని పలువురు ఓదార్చారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

*నర్సంపేట, జూన్ 26, (ప్రభాతవార్త)*



ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ఏఐఎఫ్డిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు.బుధవారం నర్సంపేట పట్టణంలో ఏఐఎఫ్డిఎస్ ఆధ్వర్యంలో డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం వల్ల ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాడడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమై 15 రోజులు కావస్తున్న ఇప్పటివరకు కనీస సౌకర్యాలు సరైన భవనాలు మంచినీటి సౌకర్యం మరుగుదొడ్లు సరిపడా ఉపాధ్యాయులు లేక ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోకపోవడం ద్వారా ప్రభుత్వ విద్య విధానం కనుమరుగు అవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థులకు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు రాక గోడలను చూడాల్సిన పరిస్థితి ఉందన్నారు.రెగ్యులర్ ఎంఈఓలు లేక ప్రభుత్వ విద్య విధానం వెనుకబడిపోతున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు రాకేష్, వంశీ, శివ, శ్యామ్, అజయ్, అంజి పాల్గొన్నారు.

## భూతగాదాలో ముగ్గురు అరెస్టు

*నెక్కొండ, జూన్ 26, (ప్రభాతవార్త)*



నెక్కొండ మండలం ముదిగొండ గ్రామంలో భూమి తగాదాలో ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్కు పంపించినట్లు నెక్కొండ ఎస్ఐ తెలిపారు. వివరాల ప్రకారం 25-06-2024న ముదిగొండ గ్రామం ఎట్ల ఉప్పలయ్య సన్నాఫ్ వీరయ్య(60) ఇచ్చిన ఫిర్యాదు మేరకు 307 అటెమ్టు మర్డర్ కేసు నమోదు జేయడం జరిగింది. ఇందులో ముఖ్య వివరాలు ఎట్ల ఉప్పలయ్యకు ఇద్దరు భార్యలు కాగా మొదటి భార్యకు ఒక కొడుకు, ఒక కూతురు, రెండో భార్యకు ఒక కొడుకు అందరికీ సమానంగా ఆస్తులు పంచగా 30 గుంటల భూమి దగ్గర గత కొన్ని సంవత్సరాల నుంచి గొడవలు జరుగుతుండగా చిన్న కొడుకు ఎట్ల అశోక్, కోడలు హేమలత, రెండవ భార్య అయిన ఎట్ల యాకమ్మ ముగ్గురు కలిసి ఎట్ల ఉప్పల యొక్క పొలంలోకి వెళ్లి సర్వే చేయించి హద్దులు నాటుతుండగా అక్కడే ఉన్న ఎట్ల ఉప్పలయ్య వెళ్లి ఆపగా అతనిని కాళ్లకు నడుంకి మెడకి తాడు కట్టి అతన్ని చంపాలనే ఉద్దేశంతో తాడుతో కొంత దూరం లాక్కెళ్లినట్లుగా దరఖాస్తు ఇచ్చారు. దానిపైన కేసు నమోదు చేసి అతను రెండవ భార్య, కొడుకు, కోడల్ని రిమాండ్కు పంపడం జరిగిందని, భూమి తగాదాలను సామరస్యంగా లేదంటే కోర్టు ద్వారా పరిష్కరించుకోవాల్సి ఉందిగా. నెక్కొండ మండల ప్రజలకు తెలియజేశారు. భూమి తగాదాల్లో ఎలాంటి గొడవలు జరిగినా వారిపై కేసులు పెట్టి జైలుకు పంపించడం జరుగుతుందని కావున ఏ సమస్య అయినా సామరస్యంగా పరిష్కరించుకోవచ్చన్నారు.

# శ్రావణ్ శాస్త్రీని సన్మానించిన గౌతమి హైస్కూల్ యజమాన్యం

*నెక్కొండ, జూన్ 26, (ప్రభాతవార్త)*

ఆధ్యాత్మిక, వేద జ్యోతిష రంగాలలో నెక్కొండకు చెందిన బూరుగుపల్లి శ్రావణ్శాస్త్రీ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని గౌతమి విద్యానికేతన్ హైస్కూల్ కరస్పాండెంట్ అనంతుల మురళీధర్, ప్రిన్సిపాల్ కల్పనలు అన్నారు. ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత, గౌతమి విద్యానికేతన్ హైస్కూల్ పేరెంట్, ఆత్మీయ మిత్రుడు బూరుగుపల్లి శ్రావణ్శాస్త్రీ, ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రో ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 23న న్యూఢిల్లీలో జరిగిన వేద జ్యోతిష్య సమ్మేళనంలో



ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న సందర్భంగా ప్రిన్సిపాల్ అనంతుల కల్పన అధ్యక్షతన పాఠశాలలో అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కరస్పాండెంట్ అనంతుల మురళీదర్ మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రొఫేసర్ ఆస్ట్రాలజీలో పీజీ పూర్తి చేసిన శ్రవణ్ రెండు దశాబ్దాలుగా వేదిక్ ఆస్ట్రాలజీలో పరిశీలనలు చేస్తూ ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందిస్తుండటం ప్రశంసనీయమన్నారు. ఢిల్లీ వేదికగా పాఠశాల పేరుపెట్టైన శ్రవణ అవార్డు అందుకోవడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని వారి సేవలు మరింత విస్తృతం కావాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రవణ్శాస్త్రీకి పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఈవీఎం వివిప్యాట్ గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్ రాహుల్ శర్మ

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ఈవీఎం, వివిప్యాట్ గోడౌన్ ను బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వీవీ ప్యాట్ స్లిప్పులు, అడ్రస్ ట్యాగ్స్, ధర్మల్ పేపర్స్ తొలగింపు ప్రక్రియను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీ ప్యాట్స్ గోడౌన్ వద్ద పటిష్ట భద్రత కొనసాగించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈవీఎంలు, వీవీ ప్యాట్ లు పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో కలెక్టర్ సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన కూరగాయల ధరలు వెంటనే ధరలు తగ్గించాలి

## సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి రాములు



ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులపై ధరలు తగ్గించాలని సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు రాములు సిపిఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కూరగాయలతో మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్‌లో ధర్నా చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిత్యవసర వస్తువుల ధరలు, కూరగాయలలు, పప్పులు, నూనెలు, ఆకాశాన్ని అంటాయని, మధ్యతరగతి కుటుంబీకులు కొనలేని విధంగా ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు తగినంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు తండ మాండయ్య, నిమ్మల మనోహర్, మర్రి విజయ్, అంబాల స్వామి, సూర మొగిలి మేకల విజయ, పాటి సావిత్రి, తండ రాధిక, పి.రాజిరెడ్డి, మర్రిపెల్లి విజయ, గడ్డం సంజీవ్, తనగ్గెళ్ళ కనుకమ్మ, గొట్ట్ కనుకమ్మా, మనోహర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

## పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్



పరకాల, జూన్ 26, ప్రభాతవార్త

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం పరకాల పోలీసుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం– అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ కిషోర్‌కుమార్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా మత్తు అనే మహమ్మారి నుంచి కాపాడేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేవారు. మాదక ద్రవ్యాల వినియోగం అన్నింటికంటే భయంకరమైన వ్యసనాన్ని చాపకింద నీరులా వ్యాప్తి చెందకుండా ముందస్తు అప్రమత్తం చాలా కీలకమైనది అన్నారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత, విద్యార్థులు సహకరించాలని పేర్కొన్నారు. సమాజానికి నష్టం కలిగించే మాదకద్రవ్యాలను నియంత్రించే విధంగా యువతకు, పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. మాదకద్రవ్యాలు వినియోగం వల్ల సామాజిక, మానసిక,శారీరక అనారోగ్యాలు తలెత్తుతాయని, అందుకే దేశ భవిష్యత్తును కుంగదీసే మాదకద్రవ్యాలను పకడ్బంధీగా అరికడదామన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల సీఐ రవి, రాజు, ఆత్మకూరు, శాయంపేట, పరకాల ఎస్ఐలు పోలీస్ సిబ్బంది, మున్సిపల్, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు అందేదెప్పుడు

పరకాల, జూన్ 26,ప్రభాతవార్త



ఎన్నికల ముందు ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేసి తీరుతామని హామిలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలిచిన తరువాత అమలు చేయకపోవడం ఏమిటని బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు పాలకుర్తి తిరుపతి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని నేడు వాటిని అమలు చేయడంలో విఫమైందని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు గ్రామాలలో పాత పింఛన్‌నే లబ్ధిదారులకు అందిస్తున్నారని వాపోయారు. ఇచ్చిన మాట ప్రకారం వృద్ధాప్య, వితంతు పెన్షన్లను అర్హులైన ప్రతి ఒక్కరికి రెండు వేల నుండి నాలుగు వేల రూపాయాలను ఇంట్లో ఉన్నందరికి పెన్షన్ అందజేయాలని కోరారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్ని నెరవేర్చే వరకు భారతీయ జనతా పార్టీ ఉద్యమిస్తుందని పేర్కొన్నారు.

# నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

నీట్ పరీక్షల జరిగిన అవకత అవకలపై సమగ్ర సర్వే నిర్వహించాలని శనిగరపు సాహు మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మోదీకి ఆదాని, అంబానీల ఆస్తులు కాపాడడానికి ఉన్న శ్రద్ధ విద్యార్థుల భవిష్యత్తుపై లేదని సాహు శనిగరపు అన్నారు. అదేవిధంగా నీట్ పరీక్షలో జరిగిన పేపర్ లీకు, అవకతవకలుకు కారకులపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేసి చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సక్రమంగా పరీక్ష నిర్వహించలేని ఎన్‌టీఏ(నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ)ని రద్దు చేయాలని కేంద్ర విద్య శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# ఎమ్మార్పీఎస్ రజహోత్సవాలకు వేలాదిగా తరలిరావాలి

## -ఏబీసీడీల వర్గీకరణ ముఖ్య ఎజెండా

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో ఎమ్మార్పీఎస్ ప్రచురణ పత్రాన్ని ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర పొలిటి బ్యూరో అధ్యక్షులు సాతూరి వెంకన్న మాట్లాడుతూ.. జూలై 7న రవీంద్రభారతిలో జరిగే రజహోత్సవాల్లో భాగంగా తెలంగాణ జిల్లాల నుండి మాదిగ మేధావులు, కవులు, కళాకారులు, మాదిగ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఉత్సవాలను సక్సెస్ చేసుకోవలసిందిగా కోరారు. ముఖ్యఅతిధులుగా రాష్ట్ర అధ్యక్షులు మేడిపల్లి పాపయ్య హాజరై సమావేశంలో ప్రసంగిస్తారని అన్నారు. ఏబీసీడీల వర్గీకరణ ముఖ్య ధ్యేయంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలో విలేకరుల సమావేశం తెలిపారు. అనంతరం ప్రచురణ పత్రాన్ని ఆవిష్కరించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలస్వామి, జిల్లా కన్వీనర్ గంగరపు సుమన్, కార్యదర్శి పోతులూరి గోపి, గంగారపు యశ్వంత్, సిలక రాజేష్, బొక్క రాజు, కడారి సాంబయ్య, రాజారాం, సాతురి కోమల, దమ్మగాని రాజు, దూడపాక కళావతి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 26 ప్రభాతవార్త :




మాదక ద్రవ్యాల దుర్వినియోగంతో యువత భవిత నిర్వీర్యం అవుతుందని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి అన్నారు. బుధవారం ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేకదినం సందర్భంగా మహిళలు పిల్లలు దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మత్తు పదార్థాల దుర్వినియోగం పర్యవసనాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం అధ్యాపకులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కనకయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం


భీమదేవరపల్లి ప్రభాతవార్త:



మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం మండల అధికారులు నిర్వహించారు. గురువారం వంగర పిహెచ్‌సి డాక్టర్ రెహమాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబా హాజరై ప్రభుత్వ నిషేధిత పదార్థాలపై వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిషేధిత పదార్థాల అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం సందరర్భంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలుపుతూ యుక్త వయసులో ఉన్న పిల్లలపై తల్లిదండ్రుల దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ నిషేధిత పదార్థాలైన గంజాయి, కొకైన్, గుట్కా, విద్యార్థులు ఆకర్షితులై పెడదోవ పట్టి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఐసీడీఎస్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీకి ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. రైతులు పంట రుణాలపై అప్పు తీసుకున్న రైతులకు రెండు లక్షలు రుణమాఫీకి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్మంలో క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి ఆమోదం తెలపడం హర్షనీయం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి రైతుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాలకు చెందిన రైతులు, కూలీలు పాల్గొన్నారు.

# వైద్య సేవలకు అవసరమయ్యే ప్రతిపాదనలు అందజేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

వైద్య సేవలకు అవసరమయ్యే పరికరాలు, ఆపరేషన్ థియేటర్ల ఏర్పాటుకు ప్రతి పాదనలు అందజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ 100 పడకల ఆసుపత్రి పర్యవేక్షకులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. సుదూర ప్రాంతాల నుండి వివిధ రకాల వైద్య సేవలకు వచ్చే ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసు పత్రిలో సదుపాయాలు, రోగి సహాయకుల కోసం మౌలిక వసతులను హాస్పి టల్ పర్యవేక్షకులను నవీన్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. అనం తరం వైద్యాధికారులతో మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలకు సైతం ప్రభుత్వ వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వైద్యులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ హాస్పిటల్ కు ధీటుగా వైద్యసేవలు అందించేందుకు



వైద్యాధికారులు కృషి చేయాలని అన్నారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వైద్య సేవలకు వచ్చే ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నామని, వైద్య సేవలకు ప్రజలు ప్రయివేటు హాస్పిటల్ వెళ్లకుండా చూడాలని, అలాగే వందకు వంద శాతం ప్రభుత్వ హాస్పిటల్ సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని వైద్యాధి కారులను జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో 100 పడకల ఆసుపత్రి వైద్యులు, స్టాఫ్ నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అందరికి వైద్యం అందుబాటులో ఉండాలి

**మొదటి పేజి తరువాయి**

అందరికి వైద్యం అందుబాటులో ఉండేలా ఆసుపత్రి యాజమాన్యం చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని సర్జికల్ వార్డు, రేడి యాలజి, హమ్ క్యాజువాలిటి, డిఈఐసి డయాలసిస్ తదితర విభా గాలను పరిశీలించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అధికారులను ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఆసు పత్రిలో ప్రజలకు అవసరమైన అన్ని వ్యాదులకు చికిత్స అందించడం జరుగు తుందని ఈ




అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అధికారుల సిబ్బంది హాజరు క్రమశిక్షణ సమయపాలన పాటిం చాలని, ఆసుపత్రి చుట్టుప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేవిధంగా చూడా లన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలుగ కుండా కావాల్సిన అత్యవసర మందులు, వైద్యం అందుబాటులో ఉండేలా చూడాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి కావాల్సిన పోలీస్ ఔట్ పోస్టు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండ్ డాక్టర్ శ్రీనివాసరావు, ప్రభుత్వ మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ బి.వెంకట్రాములు, ఆర్ఎంవో డాక్టర్ బి.జగదీశ్వర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చిన్నారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, జూన్ 26 ప్రభాతవార్త :*

చిన్నారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని జిల్లాకలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. బుధవారం జిల్లాలోని శామీర్‌పేట గ్రామంలోని అంగన్‌వాడీ-2 కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా కేంద్రంలో పిల్లలకు అందించే ఆహారాన్ని పరిశీలించి చిన్నారులకు అందించే ఆహారంపట్ల అత్యంత జాగ్రత్తగా వ్యవ హరించాలని, నిరంతరం అప్రమత్తంగా ఉంటూ నాణ్యమైన కూరగాయలు, ఆకు కూరలతో శుచి రుచికరమైన భోజనాన్ని అందించాలని సూచించారు. అలాగే వంటపాత్రలను తనిఖీచేసి కేంద్రంలోనూ, ఆహారం వండే వంటపాత్రల విషయంలో పరిశుభ్రతను పాటించాలని పేర్కొన్నారు. కేంద్రానికి వచ్చిన గుడ్ల నాణ్యతను పర్యవేక్షించి కొలతప్రకారంగా గుడ్లు ఉండేవిధంగా సరిచూసుకోవాలని, ప్రతీరోజు గర్భిణీలకు బాలింతలకు చిన్నారులకు సక్రమంగా అందించాలని అన్నారు. కేంద్రంలోని బలహీనంగా ఉన్న పిల్లల బరువు, ఎత్తు కొలతలను పరిశీలించి ప్రతీవారం చిన్నారుల బరువు కొలతలను ఎంతోజాగ్రత్తగా సరైన విధంగా నిర్వహించాలని, ఆ వివరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా సీడీపీఓలు, సూపర్‌వైజర్‌లు, ఈ అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పరిశీలించాలని, అలాగే పిల్లల బరువు,



ఎత్తు కొలతలు వందశాతం ఉండేవిధంగా చూడాలని సూచించారు. అదేవిధంగా బల హీనంగా ఉన్న చిన్నారుల తల్లులతో మాట్లాడి వారికి తగిన సూచనలు చేశారు. కేంద్రంలో అందించే ఆహారంతోపాటు ఎక్కువ సార్లు ఆహారాన్ని తీసు కోవాలని ఆరోగ్యలక్ష్మీ తల్లులకు సూచించారు. బలహీనంగా ఉన్న చిన్నా రులకు ఆశాలు, అంగన్‌వాడీలు బలమైన ఆహారాన్ని అందించి తగిన విధంగా వారిని ఆస్పత్రిలో చూపించాలని తెలిపారు. పర్యవేక్షణలో కలెక్టర్ వెంట డీడబ్ల్యూఓ జయంతి, సీడీపీవో రమాదేవి, అంగన్‌వాడీ టీచర్ స్వరూ, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను కళాశాలను తనిఖీ చేసిన కలెక్టర్

*ములుగు, జూన్ 25, ప్రభాతవార్త :*

ములుగు మండలం జాకారంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల హాస్టల్‌ను ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సౌకర్యాల గురించి, విద్యా బోధన గురించి విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠ్య పుస్తకాలు అందాయా, యూనిఫాం అందించారా, పాఠశాలలో తరగతుల బోధన జరుగుతుందా అని అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భోజనం, అందిస్తున్న ఆహారం రుచిగా, పరిశుభ్రంగా ఉంటుందా, కోడి గ్రుడ్డు, పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా వివరాలను విద్యార్థుల నుంచి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులతో భవిష్యత్తు లక్ష్యాల గురించి సరదాగా కలెక్టర్ ముచ్చటించారు. విద్యార్థులు తమతో కలెక్టర్ సరదాగా ముచ్చటించడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీషు జూనియర్ లెక్చరర్ రాంరెడ్డి, అసిస్టెంట్ కేర్ టేకర్ మహేష్, ములుగు తహసీల్దార్ విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అపరేషన్ కగార్ వ్యతిరేకంగా ప్రదర్శనలు చేపట్టండి

**మవోయిస్టు అధికార ప్రతినిధి జగన్**

*వెంకటాపురం(నూగూరు) ప్రభాతవార్త:*



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దండ కార ణ్యంలో రాజకీయ అధికారంకోసం చేపట్టిన అపరేషన్ కగార్‌ని నిలిపివేయలని డిమాండ్ చేస్తు తెలంగాణ రాష్ట్ర మవోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరిట భుధవారం నాడు లేఖను విడుదల చేశారు. ఆలేఖలో జల్ జంగిల్ జమీన్ కోసం పోరాడుతున్న విప్లవ కారుల మీద,ఆదివాసీలపైన నూతనంగా కగార్ పేరుతో సైనిక క్యాంపె యిన్ చేపట్టి ఆరు నెలలుగా ఊచకోత మొదలు పెట్టారు అని జనవరి నుండి ఇప్పటి వరకు నూట ముప్పై మందికి పైగా హత్యలు చేశారు అని పిట్టాపడ, చిపురుబట్టి, కోర్చిల్, పిడియా, అపటోలా, కాకూర్ లాంటి అవమాన చర్యలకి పాల్పడుతూ నర సంహారం సృష్టిస్తున్నారు అని హత్య లకి గురి అయిన వారికి డ్రస్‌లు తోడిగి ఎన్‌కౌంటర్‌లుగా చిత్రిక రిస్తున్నారు అని భారతదేశంలో జరుగు తున్న ఇంతటి నరసంహారాన్ని చూసి అంతర్జాతీయ సమాజం ఏకమై భారతప్రజా యుద్దాన్ని కాపాడు కోవడానికి అమెరికా, లాటిన్ అమెరికా, యూరప్, అఫ్రికా, అసియ ఖండాల్లో కగార్ పేరుతో చట్ట విరుద్దంగా జరుగుతున్న ఫాసిస్టు దురాఘాతాలను వ్యతిరేఖిస్తున్నారు అని అక్కడ దీనికి వ్యతి రేఖంగా ప్రదర్శనలు చేపడుతున్నారు అని ఇక్కడ కూడా దానిని వ్యతిరే ఖించాలని దానికోసం జూలై 1వ తేదిన మన దేశ ప్రజలపై జరుగుతున్న తక్షణమే నిలిపివేయలని మొహ రించిన బలగాలను వెనకకు తీసుకు కోవాలని ఆతేదిన కగార్ వ్యతిరేఖ దినంగా పాటించాలని దీనికి మేధ వులు, ప్రజాస్వామిక వాదులు, రచయితలు, కూడా మద్దతు తెలిపి జూలై 1న కగర్‌కి వ్యతిరేఖ ప్రదర్శనలు చేపట్టలని అలేఖలో పిలుపు నిచ్చారు

# గంజాయి మత్తులో పడి యువత భవిష్యత్తు కోల్పోవద్దు

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

*మహబూబాబాద్, జూన్26, ప్రభాతవార్త*

యువత గంజాయి మత్తులో పడి తమ ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసు కోవద్దని జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్ అన్నారు. అంతర్జాతీయ మాద కద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా బుధ వారం జిల్లాకేంద్రంలో



బైక్‌ర్యాలీ నిర్వహించి మానవహారం చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణే లక్ష్యంగా పోలీసులు ముందుకు సాగుతున్నారన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మత్తు దందాపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. జిల్లాలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. డ్రగ్స్, గంజాయి కొనుగోలు చేస్తూ పట్టుబడిన వారిని అదుపులోకి తీసుకొని తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చి వారిలో మార్పు కోసం రిహాబిటేషన్ సెంటర్స్‌కు పంపి వారికి కొత్త జీవితం పరిచయం చేసే ప్రయత్నంలో పోలీస్‌లు ముందుడుగు వేస్తున్నారన్నారు. తల్లిదండ్రులు సైతం ఇంట్లో పిల్లలపై చెడు దారుల్లో వెళ్లకుండా పర్యవేక్షించాలని అన్నారు. మత్తు విక్రయ కేంద్రాల గురించి సమాచారం తెలిస్తే డయల్ 100కి లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్పి కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు ఎస్పి జోగులు చెన్నయ్య, డిఎస్పి తిరుపతిరావు, డిసిఆర్‌బి వర్టికల్స్ డిఎస్పి మోహన్, ఏ.ఆర్ డిఎస్పి శ్రీనివాస్, విజయ్ ప్రతాప్, సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బస్టాండ్ పునర్నిర్మాణానికి స్థల పరిశీలన...

కాగా ములుగు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ను పునర్నిర్మించుటకు స్థలాన్ని పరిశీలించారు. బస్టాండ్ పరిసరాల్లో ప్రభుత్వ భూమి వివరాలను స్థానిక తహసీల్దార్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట వరంగల్ ఆర్.ఎం విజయ భాను, ఈఈ భాస్కర్, డిప్యూటి ఆర్ఎంఓ భాను కిరణ్, డిఎం సురేష్, బస్ స్టేషన్ మేనేజర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బండారుపల్లి గ్రామంలోని మోడల్ స్కూల్ కు సమీపంలో ఇండోర్ స్టేడియం పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పరిశీలించారు. ఆయన వెంట జిల్లా యువజన మరియు క్రీడల అధికారి, ఇం చార్జీ ఈడీ తుల రవి, పంచాయతీ రాజ్ ఏఈ అజిత్ తదితరులు పాల్గొన్నారు.

